చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
సోమవారం
21.07.2025

సంపుటి : 15 సంచిక: 309
పేజీలు: 6 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## డబ్ల్యూటీసీ ఫైనల్‌స్‌పై కీలక నిర్ణయం..

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (WTC) ఫైనల్ మ్యాచ్ ఆతిథ్యంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ICC) కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మూడుసార్లు టెస్టు గద (Test Mace) సమరాన్ని నిర్వహించిన ఇంగ్లండ్ బోర్డు(ECB)కే పట్టం కట్టింది ఐసీసీ. వచ్చే సీజన్ ఒక్కటే కాదు మరో రెండు ఫైనల్స్ బాధ్యతను కూడా ఈసీబీకే రాసిచ్చింది. 2027, 2029, 2031 టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌స్‌కు ఈసీబీనే ఆతిథ్యం ఇవ్వనుంది. గత మూడు సీజన్ల డబ్ల్యూటీసీ ఫైనల్స్ ఇంగ్లండ్‌లోనే జరిగాయి. దాంతో.. ఈసీబీకి అధిక ప్రాధాన్యం ఇవ్వడం సమంజసం కాదని.. వచ్చే సీజన్లకు వేదికను మారిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. కానీ, ఈసీబీ అత్యంత పకడ్బందీగా ఈ మ్యాచ్‌లను నిర్వహించింది. అంతేకాదు అక్కడి ప్రేక్షకులు ఐదు రోజుల ఆటను చూసేందుకు భారీగా తరలివచ్చారు కూడా. ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న ఐసీసీ.. డబ్ల్యూటీసీ టైటిల్ పోరును సమర్థంగా నిర్వహించిందినందున.. వేదికను మార్చడం సరైంది కాదని భావించింది.



# బోనమెత్తిన కరీంనగర్ కలెక్టర్





తెలంగాణ సంస్కృతితో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలిసి పోయారు. తెలంగాణ సంప్రదాయాలను గౌరవిస్తూ కలెక్టర్ ఆదివారం సంప్రదాయ దుస్తుల్లో, చక్కగా బోనం ఎత్తుకుని ఆలయానికి వచ్చి.. బోనం చెల్లించి.. బెల్లం శాక పోసి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ జీవన విధానం, సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. ఆదివారం కోతిరాంపూర్ లోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి బోనాలు సంబంధించి మొక్కులు చెల్లించి.. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కలెక్టర్ చేతుల మీదుగా పూజా తంతు జరిపించారు. జిల్లా ప్రజలందరి పైనా అమ్మవారి దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. వర్షా లు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామమని పేర్కొన్నారు.

- చట్టం కరీంనగర్

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## నాందేడ్ తిరుపతి స్పెషల్ రైలును ఆర్మూర్ స్టేషన్‌లో ఆగేలా చూడలి



**చట్టం ఆర్మూర్:** నాందేడ్ తిరుపతి స్పెషల్ రైలును ఆర్మూర్ స్టేషన్ లో ఆగేలా చూడలనీ అలాగే శాశ్వతంగా నడిచేల చేయాలనీ, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డికి, ధర్మపురి అరవింద్, లను పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ కోరారు. రైలు నెంబర్ SpTrain 07015, 07016 ఆగస్టు నెలలో ప్రారంభం కానున్న ఈ స్పెషల్ రైలు ప్రతి శనివారం నాందేడ్ నుండి బయలు దేరి నిజామాబాద్, జగిత్యాల్, వరంగల్ మీదుగా తిరుపతి వెళ్తుంది, తిరిగి ఆదివారం అదే మార్గంలో నిజామాబాద్, నాందేడ్ చేరుకుంటుంది. ఇట్టి రైలు నిజామాబాద్ తర్వాత జగిత్యాల్ లో ఆగుతుంది. మీరు రానున్న పార్లమెంట్ సమావేశాల్లో కాని, రైల్వే మంత్రిని కలిసి ఆర్మూర్ లో స్టాప్, ఆగేలా చూడలని దీనికి ఇద్దరు ఎంపీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఆర్మూర్ లో రైలు ఆగడం వలన ఆర్మూర్, బాల్కొండ, నిర్మల్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గల నుండి తిరుపతికి వెళ్లే ప్రజలకు సులభంగా, సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అలాగే ఇట్టి స్పెషల్ రైలును నెల రోజులు మాత్రమే కాకుండ శాశ్వతంగా నడిచేల చూడాలని కోరారు.

## సిపిఎం ఆర్మూర్ ఏరియా కమిటీ సమావేశం




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం ఆర్మూర్ ఏరియా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు నిర్ణయాలు చేయడం జరిగిందనీ సిపిఎం నాయకులు పల్లపు వెంకటేష్, కూతాడే ఎల్లయ్య తెలిపారు. ఈ నెల 21న నిజామాబాద్ లో జిల్లా స్టడి సర్కిల్ కు డివిజన్ కమిటి సభ్యులు అందరూ హాజరు కావాలి. పార్టీ సభ్యుల క్లాసులు జూలై 27,28 తేదీలలో ఆర్మూర్ లో ఉంటుంది సభ్యులను హాజరు పరచాలని నిర్ణయం. డివిజన్ స్టడీ సర్కిల్ పార్టీ ఆల్ ఇండియా మహాసభల తీర్మానం పై 28న వుంటుంది. 26న తాళ్ళరాంపూర్కు జిల్లా జడ్జి వస్తున్న సందర్భంగా తాళ్ళరాంపూర్ కు వెళ్ళాలి. ఈ నెల 30న నిజామాబాద్ లో జిల్లా వర్క్ షాప్ కు అందరూ హాజరు కావాలి. లోకల్ ఎన్నికలలో రెండు నెలలు వార్డ్, గ్రామాలలో సమస్యలపై సర్వే చేసి ఆందోళనలు జరుపాలి. ఆర్మూర్ లో రెండు వార్డులు, చేపూర్ లో ఒక్క వార్డు, అలూరు మండల్ రాంచెంద్రపల్లిలో వార్డు మెంబర్, గుత్పా సర్పంచ్, దాసునగర్ కార్పొరేటర్గా చేయాలి. శాఖ సమావేశాలు నెలనెలా నిర్వహించాలి అని నిర్ణయం తీసుకున్నారని వారు తెలిపారు.

## మహాత్మా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆర్మూర్



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ లో గల మజీద్ ఇ మహమ్మదీయ ఆవరణలో ఆదివారం రోజు ఆర్మూర్ మహాత్మా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆర్మూర్ కార్యక్రమాన్ని నిర్వహించామని వ్యవస్థాపకులు సుంకే శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ ఆదివారం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని కాలనీ వాసులు మజీద్ కమిటీ సభ్యులు పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశామన్నారు. డ్రైనేజీలు శుభ్రం చేశామని, చెత్త చెదారాన్ని తొలగించామని తెలిపారు. వర్షాకాలం ఉన్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ పోస్టర్ ఆవిష్కరణ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపాల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న జరుగనున్న విద్యాసంస్థల బంద్ కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు, ఏఐపీఎస్యు, పిడిఎస్యు ఏఐఎఫ్డిఎస్, ఏఐఎస్బి, విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐపీఎస్యు ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి గోపాల్ సింగ్ ఠాగూర్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యంగా తీసుకుంటూ, విద్యార్థుల సమస్యలను ఉదాసీనంగా చూస్తోందని ఆరోపించారు. ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న రూ.8000 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణం విడుదల చేయాలని, రూ.150 కోట్ల బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించి, అద్దె భవనాల స్థానంలో సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు నిశ్చిత కాలం ఉచిత ఆర్టీసీ బస్ పాసులు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అన్ని సమస్యల పరిష్కారాల కోసం జూలై 23న బంద్ ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. విద్యార్థులు, మేధావులు, సామాజిక వేతలు గలవారు, ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు ఈ ఉద్యమానికి మద్దతు తెలిపి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ కొండ విగ్నేష్, పిడిఎస్యు సహాయ కార్యదర్శి సిద్ధార్థ, పిడిఎస్యు కళ్యాణ్, మనోజ్ ఏఐపీఎస్యు గణేష్, సూర్య పాల్, ఎస్ఎఫ్ఐ ఆర్మూర్ మండల కార్యదర్శి శ్రావణ్, దినేష్, పిడిఎస్యు ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముత్యాల పోచమ్మకు బోనాల పండుగ



**చట్టం, ఎల్లారెడ్డి :** ఆషాఢమాసం చివరి ఆదివారం సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలోని నాలుగవ వార్డు దేవునిపల్లి గ్రామం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. గ్రామ దేవత ముత్యాల పోచమ్మ అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా బోనాల పండుగను గ్రామస్తులు ఎంతో ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు అందరూ కలసి అమ్మవారికి ఓడి బియ్యం, పూజా ద్రవ్యాలు సమర్పిస్తూ గ్రామ శాంతి, సమృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాషాయ వస్త్రధారణతో బోనాలను భక్తిపూర్వకంగా మోసి ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారుకుని నిండైన భక్తి సంగీతం మధ్య సాగాయి. దేవునిపల్లి ప్రధాన వీధులన్నీ కాషాయ కాంతులతో మెరిసిపోయాయి. బోనాల సందర్భంగా గ్రామం మొత్తం పండుగలో ఉత్సాహంగా కనిపించింది. పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకోవడంతో ముత్యాల పోచమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రత్యేక ఆకర్షణగా బోనాల ఊరేగింపు, డిజే పాటలతో బృందాలు, దప్పుల చప్పుళ్లు గ్రామాన్ని శోభాయమానంగా మార్చాయి. ఆలయ కమిటీ, గ్రామ యువత సమన్వయంతో భద్రత, శాంతి, పర్యవేక్షణ ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని భక్తి, సమైక్యత, సాంప్రదాయం అనే మూడు మూలాల్ని చాటి చెప్పారు.

## వికలాంగులకు హామీ నెరవేర్చాలి – పెన్షన్ పెంపు డిమాండ్

**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం వికలాంగులకు రూ.6000, చేయూత పెన్షన్ రూ.4000 చెల్లింపుని వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (VHPS) నేతలు డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మండలం పెద్దూరులో VHPS MRPS నేతల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. జూలై 27న నిర్వహించనున్న వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వేదికగా నిర్వహించే ఈ కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ప్రతి గ్రామం నుండి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులు పెద్ద ఎత్తున హాజరయ్యేలా ఆహ్వానం అందజేశారు. అలానే తీవ్ర వైకల్యం ఉన్న వికలాంగులకు రూ.15,000 చెల్లించాలనీ, హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐసిసి ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ ప్రకటించాలనీ, చట్ట సవరణ ఆర్డినెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖలలో 4 శాతం ఉద్యోగాలను చట్ట ప్రకారం భర్తీ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో MRPS, VHPS అనుబంధ సంఘాల నాయకులు, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



# పేరుకే ప్రజావాణి



- నెలలు గడిచిన పరిష్కారం కానీ ఫిర్యాదులు
- ప్రతి నెల ఫిర్యాదుల ప్రాసెస్ ఏ దశలో ఉన్నాయో కలెక్టరేట్ లో నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలి
- స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ

**చట్టం రామగుండం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తీసుకువచ్చిన ప్రజావాణి కార్యక్రమం పెద్దపల్లి జిల్లాలో పేరుకే ప్రజావాణి సమస్యల పరిష్కారం నెలలు సంవత్సరాలు గడిచిన పరిష్కారం శూన్యం ఇది పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజల ఆవేదన. ఇదిలా ఉండగా పెద్దపల్లి జిల్లాకు చెందిన బొబ్బిలి సత్యనారాయణ సహ చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ జిల్లా ప్రజల ప్రజా ప్రయోజనార్థం 1.పెద్దపల్లి నుండి మంథనికి వెళ్లే మార్గంలో గల రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై లైట్స్ ఏర్పాటు చేయించాలని తేదీ 16 డిసెంబర్ 2024 రోజున ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతానికి 7 నెలలు గడిచిన ఈ ఫిర్యాదు పై ఎలాంటి పరిష్కారం లేదు. సంబంధిత శాఖ అధికారులు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశం , ఆర్ అండ్ బి జిల్లా అధికారి బావ్ సింగ్ స్పందించడం లేదు. 2. పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో విచ్చలవిడిగా అక్రమ లేఔట్లు అక్రమ గృహ నిర్మాణాలు జరుగుతుంటే సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించకపోవడంతో బొబ్బిలి సత్యనారాయణ తేదీ :3 ఫిబ్రవరి 2025 రోజున ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే 4 నెలలు గడిచిన ప్రస్తుతం వరకు ఎలాంటి చర్యలు జరగలేదు. 3. ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని పరిమితికి మించి స్కూల్ పిల్లలను ఓవర్ లోడ్ తో ఆటోలో తీసుకెళ్తున్న ఆటోపై ఆటో డ్రైవర్ పై తేదీ: 3 ఫిబ్రవరి 2025 రోజున ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తే 4 నెలలు గడిచిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు. 4. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం లోని డిఎల్ పిఓ అధికారి వి. వేణు గోపాల్ పై తేదీ : 21 ఏప్రిల్ 2025 రోజున ఇచ్చిన ఫిర్యాదు పై 3 నెలలు గడిచిన ఇప్పటివరకు ఇలాంటి చర్యలు లేవు ప్రభుత్వ జీవో ఉల్లంఘన పై , అధికారుల తప్పులపై ఫిర్యాదులు ఇస్తే స్పందించని కలెక్టర్ కోయ శ్రీ హర్ష.బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ..... ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధుల మోసాలపై, అధికారుల నిర్లక్ష్యంపై, సమస్యలపై ఒక పౌరునిగా ఫిర్యాదు రూపంలో ప్రజావాణిలో దరఖాస్తు ఇస్తే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులోని అంశాలు వద్దు ? ఫిర్యాదు చూసిన వెంటనే అడిగేది

**నీకేం లాభం ? నువ్వే ఎందుకు ఇవ్వాలి?**

**నీకేం ఇంతగా అవసరం ?**



ఇన్నిసార్లు ఈ ఫిర్యాదు పై ఎందుకు తిరుగుతున్నావు ? అసలు నీకు ఏమి కావాలి ? మళ్లీ మళ్లీ ప్రజావాణి కి ఎందుకు వస్తున్నావ్ ? అని విచిత్రంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడతారని బొబ్బిలి సత్యనారాయణ వాపోయారు. అంతేకాకుండా ప్రజావాణి కి వచ్చే ప్రజలను కూడా చిన్న చిన్న సమస్యలకు కలెక్టర్ ఆఫీస్ కి వస్తారా ? అంటూ ఉంటారు. ఎప్పుడైతే క్రింది స్థాయిలో అధికారుల స్పందించక పోతనే గ్రామ , మండల , జిల్లా ప్రజావాణి కార్యక్రమాలకు ప్రజలు వస్తుంటారు ఈ చిన్న విషయం కూడా కలెక్టర్ కి తెలియకపోతే ఎలా ? తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ కట్టే ప్రత్యక్ష , పరోక్ష పన్నులతోనే ప్రభుత్వం నడుస్తుందనే విషయాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్మరిస్తే ఎలా? అలాంటి ప్రజలమైన మాకు ప్రతినిధులపై , అధికారులపై , సమస్యలపై , జీవో ఉల్లంఘనలపై , అధికారుల దౌర్జన్యం పై , ప్రజాప్రతినిధుల దౌర్జన్యం పై ,అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నించే హక్కు లేదా ? అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరి దగ్గర నుండి ఎలాంటి పన్నులు వసూలు చేయకుండా ప్రభుత్వ పాలన చేస్తారా మరి? గ్రామ మండల జిల్లా అధికారులు ఏవైతే ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలు ఆదేశాలను క్షేత్రస్థాయిలో తప్పకుండా ఆ విషయాలను ఆ పత్రాలను సమర్పిస్తేనే మీకు సేవలు అందుతాయని చెబుతారు. కానీ అదే విధంగా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై కనీసం శ్రద్ధ కూడా పెట్టరు. జిల్లా ఉన్నతాధికారులు మండల గ్రామ అధికారులు వారు ఉద్యోగ విధులలో చేసుకొనే కార్యక్రమాలకు వెనువెంటనే పనులు జరిగిపోతాయి ప్రజా సమస్యలు ప్రజావాణిలో ఇచ్చిన పెండింగ్లోనే ఉంటాయి. ఇదేం నిర్లక్ష్యం ఇదేం పక్షపాతం అని ఒక జిల్లా ఉన్నత అధికారి కలెక్టర్ ను సంప్రదిస్తే కూడా జిల్లా ప్రజలకు అలాంటి నిరాశే మిగులుతుంది.

**ప్రభుత్వ పథకాలు , కార్యక్రమాలు ముందా ?**

**ప్రజావాణి ఫిర్యాదులు పెండింగా?**

కలెక్టర్ కోయశ్రీ హర్ష తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి చిన్న కార్యక్రమమైనా పథకాలైన క్షేత్రస్థాయి వరకు చేరేలాగా వేగవంతంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాలను క్షేత్రస్థాయి చేరేవరకు పనిచేస్తున్నారు. మరి ప్రజల కొరకు ప్రజలే ఏర్పరచుకున్న ప్రభుత్వంలో అధికారులు ప్రజాప్రతినిధులు సేవకులు అంతిమంగా ప్రజలే యజమానులు అనే విషయం విస్మరిస్తే ఎలా? ప్రజలు ప్రజావాణి చుట్టూ తమ సమస్యలపై నెలల తరబడి తిరగవలసిందేనా ? పరిష్కారం ఎప్పుడు? ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే వెనువెంటనే అధికారికంగా కలెక్టర్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహిస్తారు? వెనువెంటనే గ్రామ మండల జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తారు విచారణ నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తారు. అంటే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు , ప్రజా ప్రతినిధుల , ఆదేశాలే పాటిస్తారా? ప్రజల సమస్యలు పట్టించుకోరా? రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కొరకు చేయాల్సిందే అందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు పనిచేస్తారు. కానీ ప్రజలు ప్రజావాణికి తీసుకవస్తున్న సమస్యలపై వాళ్లు పలుమార్లు ఫిర్యాదిస్తే ఆ ఫిర్యాదు ఏ దశలో ఉంది ? ఎక్కడ ఉంది ? పరిష్కారం అయిందా ? కాలేదా ? ఏ అధికారి దగ్గర ఉంది. తెలియని పరిస్థితి అలాంటప్పుడు ఫిర్యాదు తీసుకునే సమయంలోనే వారి ఫోన్ నెంబర్ అందులో ఉంటుంది ఆ ఫోన్ నెంబర్ కు సమస్యపై అప్డేట్ వారి సమస్య ఏ దశలో ఉంది అనే విధంగా సెల్ ఫోన్ కు మెసేజ్ వెళ్తే బాగుంటుంది కదా ? ప్రజల సమస్యలు తీర్చడానికై టెక్నాలజీని ఉపయోగించరా ? ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రభుత్వం పెట్టే పథకాలకు సమర్పించే దరఖాస్తులను వెనువెంటనే ఆన్లైన్లో చేస్తారు ఎలాంటి పత్రాలు లేకపోతే ప్రజలు ఇబ్బందులు పడాలి మళ్లీ ఆ పత్రాలను తయారుచేసుకొని మళ్లీ ఆన్లైన్లో సమర్పించాలి. కానీ ప్రజావాణిలో ఇచ్చే ఫిర్యాదు పై ఆన్లైన్ ప్రాసెస్ ఎప్పటికప్పుడు కనిపించదు. అంటూ బొబ్బిలి సత్యనారాయణ తన ఫిర్యాదులపై , తాను ప్రజావాణిలో ప్రజలు చేస్తున్న ఫిర్యాదులపై విశ్లేషణతో ప్రజావాణి కి వచ్చి సమస్య పరిష్కారం కాకుండా తిరిగి వెళుతున్న ప్రజల ఆవేదనను తన ఆవేదనను తెలియజేస్తూ ఇక ముందు అయినా ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచకుండా ప్రతినెల ప్రజావాణి పిటీషన్లపై ప్రత్యక్షంగా పరోక్షంగా మానిటరింగ్ ఉండి సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేలా కలెక్టర్ చొరవ తీసుకోవాలని బొబ్బిలి సత్యనారాయణ కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ బిచ్కుంద లోని ఖాళీగా ఉన్న పోస్టులను అతిథి అధ్యాపకులతో భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కే.అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఆంగ్లం, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, కామర్స్, బోటాని, జువాలజీ, కెమిస్ట్రీ, మ్యాథ్స్, కంప్యూటర్ సైన్స్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 23 తేదీ మధ్యాహ్నం లోపు కళాశాల కార్యాలయంలో స్వయంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు . పీజీలో కనీసం 55 శాతం ఉండి, నెట్, సెట్, పీహెచ్డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.24 న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి లో ఇంటర్వ్యూ ఉంటుందన్నారు.

## ద్విచక్ర వాహనంలో నాగుపాము



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో ఆదివారం ఉదయం అద్భుత సంఘటన చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపిన సమయంలో నాగుపాము వచ్చి నేరుగా బైక్‌లోకి వెళ్లిపోయింది. ఈ దృశ్యం చూసిన స్థానికులు భయంతో నిట్టూర్చారు. ఈరన్న పటేల్ అనే వ్యక్తి నవీపేట మండలం మిట్టాపూర్ గ్రామం నుంచి పనికి వచ్చి బాసరలో బైక్‌ను రోడ్డుపక్కన ఉంచగా పాము ప్రత్యక్షమైంది. పాము బైక్‌లోకి వెళ్లిపోవడంతో వెంటనే పాములను పట్టే రాముకు సమాచారం ఇచ్చారు. ఆయన సంఘటన స్థలానికి చేరుకొని చాకచక్యంగా పామును పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేశారు. ఈ సంఘటనతో గ్రామస్తులు, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. రాత్రివేళల్లో రోడ్డుపై ప్రయాణించే సమయంలో పాములు స్వేచ్ఛగా తిరుగుతూ ఉండే అవకాశం ఉందని, అందువల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## జూలై 23 న విద్యాసంస్థల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు

**చట్టం న్యూస్ బాన్సువాడ :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఈ నెల 23 బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు కళాశాలలు బంద్ కు *(AISF) (SFI) (AISB) (AIPSU) (PDSU) (AIFDS) (PDSU) వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపు నిస్తు నాయని A.I.S.B ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన ప్రధాన సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,వాటిని పరిష్కరించడంలో విఫలమైందని వామపక్ష విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆరోపించారు.ఈ విషయంపై ప్రతిఘటనగా జూలై 23 న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు. ప్రధానంగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అంశాలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్, ఎంఇఓ పోస్టులు భర్తీ చేయాలి

- ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి
- పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి
- అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలి
- పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలి
- అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి
- గురుకులాలలో ఆశాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలి
- బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి
- ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి
- విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాస్ ఇవ్వాలి
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి
- ఎన్ ఇ పి 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

AISF) (SFI) (AISB) (AIPSU) (PDSU) (AIFDS) (PDSU) వామపక్ష విద్యార్థి సంఘాలు** విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడతామని,జూలై 23న విద్యాసంస్థల బంద్‌ను అన్ని జిల్లాల్లో విజయవంతం చేయాలని విద్యార్థులను, యువతను,ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## బోర్లం గ్రామంలో ఘనంగా పస్క రాజుల పండగ



**చట్టం న్యూస్ బాన్సువాడ :** బోర్లం గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ బాన్సువాడే మండలంలోని బోర్లం గ్రామంలో ఆదివారం గ్రామస్తులు పస్క రాజుల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా కుటుంబ సమేతంగా గ్రామ శివారులో వనభోజనాలకు తరలి వెళ్లారు ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో పస్క రాజుల పండగలు నిర్వహించి వనభోజనాలకు తరలి వెళ్లడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నె చిన్న సాయిలు, పోతురాజు సాయిలు, బేగర్ శ్రీనివాస్, మన్నే పెద్ద సాయిలు, బేకరీ దత్తాత్రి, మన్నె సురేష్, బేగరి సాయవ్వ, బేగారి సాయిలు, మన్నె సాయిలు, మన్నే విట్టల్, మన్నె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా ప్రజావాణి రద్దు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** బోనాల పండుగను పురస్కరించుకుని ప్రభుత్వ అధికారులకు ప్రకటించిన సెలవు నేపథ్యంలో, ఈ నెల 21వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆమె కోరారు. తదుపరి ప్రజావాణి కార్యక్రమాన్ని రాబోయే సోమవారం (జూలై 28న) యధాతథంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కిర్గుల్ (బీ)లో గోరింటాకు సంబరాలు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని కిర్గుల్ (బి) గ్రామంలోని స్థానిక ఉన్నత జిల్లా పరిషత్ పాఠశాల లో ఆదివారం పాఠశాలలో గోరింటాకు ఉత్సవం. ఉన్నత పాఠశాలలో విద్యార్థినులతో కలిసి ఉపాధ్యాయురాలు గోరింటాకు ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు సాంప్రదాయ బద్దంగా గ్రామ చివరన గల గోరింటాకు చెట్టు నుండి ఆకులను తెచ్చి గోరింటాకును రుద్ది తయారుచేసి చుట్టూ చేరి పాటలు పాడుతూ... దంచి అమ్మవారికి సమర్పించి, పూజలు చేసి , ఒకరి చేతికి ఒకరు పెట్టుకున్నారు. ముఖ్యంగా ఆడపడుచులకు ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఒక ప్రత్యేకత ఉంది ఈ నేపథ్యంలో గ్రామంలో ఉపాధ్యాయుల మంచి ఆలోచనతో ఈ గోరింటాకు పండుగను కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో ప్రకృతి సిద్ధంగా పండిన గోరింటాకు పెట్టుకోవడం ఆరోగ్య కారకమే కాక, శుభ సూచకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు వెంకట లక్ష్మీ, రమాదేవి, శైలజ యోగేష్ నరేష్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి మార్గంతో నడవాలి



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర లోని స్వాధ్యాయ పరివార్ కేంద్రం గీత భవన్ ఆధ్వర్యంలో బాల సంస్కార్ కార్యక్రమాన్ని కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రోజురోజుకూ సాంకేతికత పెరగడం వల్ల వారికి అనుగుణంగా భగవద్గీత శ్లోకాలతో పాటు భక్తి మార్గం వైపు నడిపిస్తున్నట్లు గదేవార్.గోపాల్ తెలిపారు.బుడిబుడి అడుగులు వేసే చిన్నారులు సైతం మరోవైపు కుటుంబ బంధాలు బలహీనమై పిల్లల్లో నైతిక విలువలు లోపిస్తున్నాయని. ఈ దశలో పిల్లలను విజ్ఞానంతోపాటు నైతిక విలువలు, సేవాగుణం అలవర్చేలా తీర్చిదిద్దితేనే సమాజానికి మేలు జరుగుతుందన్నారు.ఎందరో అర్ధాకలితో అలమటిస్తున్న వారి పై జాలి చూపి చేతనైన సాయం చేసేలా మార్పు తీసుకురావాలని ఇందుకు విద్యాలయాలు, వివిధ సంస్థలు వేదికలవుతున్నాయన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఇళ్లలో తల్లిదండ్రులతో పాటు పలు సంస్థలు చిన్నారులతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ వీరిలో స్ఫూర్తి నింపుతున్నామని పేర్కొన్నారు.

## బాసరలో నూతన మారెమ్మ పోత లింగయ్య విగ్రహ ప్రతిష్టాపన



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని మారెమ్మ, పోత లింగయ్య, పోచమ్మ విగ్రహాల పున ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం అంగరంగా వైభవంగా జరుపుకున్నారు. మారెమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాల పునఃప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా మారెమ్మ, పోత లింగయ్య,మహా పోచమ్మ విగ్రహాల శోభాయాత్ర ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా మహిళలు మంగళ హారతులతో పాటలు పాడుతూ భక్తి భావనతో భాజ భజంత్రీల మధ్య గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పురోహితుల చేతుల మీదుగా దేవతల విగ్రహాలను అంబేద్కర్ కాలనీలో గల మారెమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేకువ జామున మారెమ్మ,పోత లింగయ్య,పోచమ్మ విగ్రహాలను ప్రత్యేక యాగం చేపట్టి వేద పండితుల వేదమంత్రాలు మధ్య పునఃప్రతిష్టాపన చేయగా పూజలను ఘనంగా నిర్వహించారు.11 జంటలతో మురళీ శ్రోతి పంతులు చేత నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు.మేళ తాళాల మధ్య భక్తులు పాల్గొని ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండి, వర్షాలు సమృద్ధి గా కురవాలని మొక్కులను చెల్లించుకున్నారు. కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యుల వివరాల ప్రకారం మారెమ్మ ఆలయం గత కొన్ని దశాబ్దాల నుండి అంబేద్కర్ కాలనీలో ఉండగా ఆనాటి దివంగత మాజీ సర్పంచ్ సుదర్శన్ రావు తమ సొంత నిధులతో ఆలయ నిర్మాణం పనులను చేపట్టి సుందరంగా తీర్చిదిద్దారు ముఖ్యంగా దసరా పండుగ మానాయి రోజున మారెమ్మ గుడి వద్ద దీపం వెలిగించడం ఆనవాయితీగా వస్తున్న పండుగను గ్రామ చుట్టుపక్కల నుండి గ్రామస్తులతో పాటు పలువురు దూర ప్రాంతాల నుండి వచ్చి దీపం వెలిగించి వెళ్తారు ఇక్కడ కొందరు భక్తులు తమ అనుకున్న పనులు అయినందుకు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యం అందించి నోములను సమర్పిస్తారు అని దళిత సంఘ నాయకులు పేర్కొన్నారు

**ఆలయ అభివృద్ధికి దాతల... క్యూ**

బాసరలో కోరిన కోరికలు తీర్చే గ్రామదేవతల అమ్మవార్లను మొక్కుల రూపంలో దాతలు విగ్రహాలను ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మారెమ్మ మందిరంలో ప్రతిష్టించేందుకు మారెమ్మ దేవత విగ్రహానికి గ్రామానికి చెందిన దంపతులు ఉమ్మాయి.భాగ్యలక్ష్మి సంజీవ్ రావు ఇవ్వగా గిరిమన్నగారి గంగారావు పోతరాజు విగ్రహాన్ని విరాళంగా అందజేశారు. వీరికి రాజా మాతాంగి ఆలయ కమిటీ, అంబేద్కర్ సంఘం సభ్యులు,కుల సభ్యులు దాతలను ఘనంగా శాలువాతో సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

CHATTAM NEWS

నిజామాబాద్
సోమవారం
21.07.2025



# ఉపాధి కల్పన ప్రోత్సాహక పథకం

▶ **లాభాలు కార్పొరేట్లకు, భారాలు ప్రజలకు**




**చట్టం రామాయంపేట :** కేంద్ర కేబినెట్ ఎంప్లారుమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (ఇ.ఎల్.ఐ)ను ఆమోదించింది. అందుకోసం రూ. 99,446 కోట్ల ఖర్చును కూడా ఆమోదించింది. ఈ స్కీము అమలైతే రాబోయే రెండేళ్ళలో 3.5 కోట్ల ఉద్యోగాలు అదనంగా వస్తాయని ప్రకటించింది. వాటిలో 1.92 కోట్ల మంది లబ్ధిదారులు వారి జీవితాల్లో మొదటిసారి ఉద్యోగాలు పొందనున్నారని తెలిపింది. 2025 ఆగస్టు 1వ తేదీ నుండి 2027 జులై 31వ తేదీ మధ్య కాలంలో కల్పించబోయే ఉద్యోగాలకు ఈ పథకం వర్తిస్తుంది. అంటే ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కల్పనకు దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయల ప్రజాధనాన్ని సబ్సిడీగా ముట్టజెప్పడానికి ప్రభుత్వం సిద్ధపడుతోంది. ప్రైవేటు యజమానులకు కట్టబెట్టే బదులు ప్రభుత్వమే తన స్వంత ఉపాధి కల్పన పథకాల ద్వారా ఆ ధనాన్ని ఎందుకు వెచ్చించకూడదు? ఇప్పటికే ఉత్పాదక ప్రోత్సాహక పథకాల ద్వారా యజమానులకు ఇన్సెంటివ్‌లు అందుతూనే వున్నాయి. ఇవి కాక పన్ను చెల్లింపుల నుండి మినహాయింపులు ఇస్తున్నారు. కొత్త వ్యాపారాలలో పెట్టుబడులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నారు ఇప్పుడు ఇ.ఎల్.ఐ ద్వారా ఉద్యోగాల కల్పన కోసం కూడా వారికి ఎందుకు ముట్టజెప్తున్నారు? వాస్తవం ఏమంటే, గత పదిహేనేళ్ళ కాలంలో వాస్తవంగా సరుకుల ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు తగ్గిపోతున్నాయి కాని కార్పొరేట్ల లాభాలు మాత్రం బాగా పెరిగిపోతూనే వున్నాయి. కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చడం కోసం వారిపై విధించాల్సిన పన్నులను ప్రభుత్వం వదిలివేసుకుంటోంది. అది చాలదన్నట్టు ఇప్పుడు వాళ్ళు చేయబోయే ఉత్పత్తికి ముందుగా ఇ.ఎల్.ఐ స్కీముతో మరిన్ని లాభాలు కట్టబెడుతోంది. తమ ఉద్యోగులకు చెల్లించవలసిన జీతాల నిమిత్తం కార్పొరేట్లకు ప్రభుత్వం సబ్సిడీ అందించడం అనేది కేవలం ఒక ఖాతా నుండి వనరులను మరొక ఖాతాకు మళ్ళించడంగా పరిగణించకూడదు. ఇది సమిష్టి ప్రయోజనాల కోసం వెచ్చించవలసిన సొమ్మును వ్యక్తిగత లాభాల కోసం దారి మళ్ళించడమే. పెట్టుబడిదారుడి దృష్టిలో ఉద్యోగాలు ఇవ్వడం అనేది ఉత్పత్తి క్రమంలో ఒక భాగం మాత్రమే. ఉద్యోగుల జీతాలను కూడా ఉత్పత్తి ఖర్చులో కలిపి లెక్కిస్తాడు. తనకు లాభం వస్తుందంటేనే పెట్టుబడులు పెడతాడు తప్ప సమాజసేవ కోసం కాదు. అదే ప్రభుత్వం చేపట్టే ఉపాధి కల్పన కార్యక్రమాలైతే ఉపాధి కల్పనే వాటి ప్రధాన లక్ష్యం. అందుకోసం ప్రజోపయోగకరంగా ఉండే పనులను ఆ కార్యక్రమాల ద్వారా చేపడతారు. ఒక స్కూలు భవనాన్ని రిపేరు చేయడమో, ఒక చెరువు పూడిక తీయడమో జరిగితే అవి ప్రజలకు ఉపయోగపడతాయి. ప్రభుత్వం చేపట్టే ఉపాధి కల్పన కార్యక్రమాలు మానవ వనరులను ఉపయోగంలోకి తెచ్చుకుని ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పనులను చేస్తాయి. ఆ పనులను చేసినందుకు ఆ కార్మికులకు వేతనాలు చెల్లిస్తారు. అదే ప్రైవేటు రంగం లక్ష్యం కేవలం లాభార్జనే. ఉత్పత్తి చేసిన సరుకులను అమ్ముకుని లాభాలు తెచ్చుకోవడమే. అలా వచ్చిన లాభాలు ఆ యజమాని జేబులోకే పోతాయి. అందుచేత ఉద్యోగాలు కల్పించినందుకు అయ్యే ఖర్చు భారాన్ని ప్రభుత్వం కూడా పంచుకోడానికి తయారవడం అంటే ప్రైవేటు లాభాల కోసం సాగే ఉత్పత్తి ఖర్చును సమాజం మీద రుద్దడమే. ప్రభుత్వ ఉపాధి పథకాలను ఎందుకు విస్తరించకూడదు? ఇ.ఎల్.ఐ స్కీము పార్ట్ 'ఎ' ప్రకారం యజమాని కల్పించే ప్రతీ అదనపు ఉద్యోగానికీ ఆ ఉద్యోగికి మొదటి నెల జీతంలో రూ.15,000 ప్రభుత్వం భరిస్తుంది. పార్ట్ 'బి' ప్రకారం నెలకు రూ. ఒక లక్ష వరకూ జీతం వచ్చే ఉద్యోగాలకు సంబంధించి ప్రతీ నెలా రూ.3000 చొప్పున రెండేళ్ళపాటు ప్రభుత్వం యజమానికి సబ్సిడీ ఇస్తుంది. కనీసం ఆరు నెలల పాటు ఆ ఉద్యోగం కొనసాగితే చాలు. సరుకుల ఉత్పతి రంగానికి ఈ ప్రోత్సాహాలు మూడవ, నాలుగవ సంవత్సరానికి కూడా వర్తిస్తాయి. అంటే తాను కల్పించే ప్రతీ ఒక అదనపు ఉద్యోగానికీ యజమానికి రెండేళ్ళ కాలంలో రూ.72,000 లభిస్తాయి. అదే సరుకుల ఉత్పత్తి రంగంలోనైతే నాలుగేళ్ళ కాలంలో రూ.1,44,000 లభిస్తాయి. ప్రతీ అదనపు ఉద్యోగానికీ ఆ ఉద్యోగికి లభించేది రూ.15,000. కాని యజమానికి మాత్రం రూ.72,000 లేదా రూ.1,44,000 ముడతాయి ! ఇప్పుడు యజమాని ఒక కార్మికుడికి నెలకు రూ.21,000 చెల్లిస్తున్నచోట ఇకముందు అతడు రూ.18,000 చెల్లిస్తాడు. తక్కిన రూ.3000 ప్రభుత్వం చెల్లిస్తుంది. దీని వలన ఇప్పటిదాకా ఆరుగురికి చెల్లించిన జీతంతో ఇకముందు ఏడుగురిని నియమించుకోవచ్చు. అంటే అదనంగా కార్మికుల శక్తిని ఉపయోగించి టర్నోవరు పెంచుకోవచ్చు. అదీ యజమానికి లాభమే. ఇప్పుడు అత్యధిక ఉద్యోగాలు కాంట్రాక్టు విధానంలో కల్పిస్తున్నారు. ఆ కాంట్రాక్టరుకు ఇంతవరకూ ఒక్కో వర్కర్ కోసం రూ.21,000 చెల్లిస్తున్నారు. ఇకముందు రూ.18,000 మాత్రమే చెల్లిస్తాడు (తాను నేరుగా నియమించినవారికి చెల్లిస్తున్నది అంతే కాబట్టి). దాని ఫలితంగా కాంట్రాక్టు పద్ధతిలో నియమించబడిన వారికి ఇకమీదట జీతాలు తగ్గుతాయి. వారికి ప్రభుత్వ సబ్సిడీ వర్తించదు. ఏ యజమాని అయినా తాను ఉత్పత్తి చేయబోయే సరుకులకు మార్కెట్‌లో డిమాండ్ తగినంత ఉంటుంద నుకున్నప్పుడే పెట్టుబడి పెట్టడానికి సిద్ధపడతాడు తప్ప ప్రభుత్వం ఇచ్చే రూ.3000 సబ్సిడీ కోసం తాను రూ.18000 ఒక్కో వర్కర్‌కీ ఊరికే ఖర్చు చేయడు కదా. అందుచేత ఈ స్కీము ఫలితంగా అదనంగా వచ్చే ఉద్యోగాలు పెద్దగా ఉండవు కాని ఇప్పుడున్న ఉద్యోగస్తులలో ఎక్కువ మందికి వేతనాలు తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఇంకోపక్క యజమానులకు లాభాలు పెరిగిపోతాయి. అదే ప్రభుత్వమే ఉద్యోగాల కల్పన పథకాలను అమలు చేస్తే అవి తప్పకుండా అదనపు ఉద్యోగాలను కల్పిస్తాయి. అంతేగాక లేబర్ మార్కెట్‌లో కార్మికుల అవసరం పెరుగుతుంది. దాని వలన గ్రామీణ కార్మికుల వేతనాలు కూడా పెరుగుతాయి.

**ఉత్పత్తి ఖర్చు భారాన్ని సమాజం మీద మోపడం**

కార్పొరేట్లు స్వంతంగా చేసిన అప్పుల్ని చెల్లు వేసే బాధ్యత అంతకంతకూ ఈ పెట్టుబడిదారీ ప్రభుత్వం తన మీద వేసుకుంటోంది. మరోపక్క కార్మిక శక్తి నిరంతరాయంగా పెట్టుబడిదారులకు అందుబాటులో ఉంచే బాధ్యతను మాత్రం సమాజంపై మోపుతోంది. కార్మిక హక్కుల్ని, వారికి వర్తించే సంక్షేమ పథకాలని, ఓవర్‌టైం చెల్లింపు నిబంధనలను ఎంతలా నీరుగార్చుతున్నారంటే అవి ఇప్పుడు హక్కులుగా కాక, అరుదుగా లభించే వరాల్లా మారిపోతున్నాయి. నిబంధనలను తన ఇష్టం వచ్చిన రీతిలో మార్చుకునే స్వేచ్ఛ యజమానికి రానురానూ పెరుగుతోంది. అంటే కార్మికులను కొల్లగొట్టే విషయంలో యజమానికి ఎట్టి ఆంక్షలూ ఉండకూడదు. అతడికి అవసరమైన కార్మిక శక్తిని ఎట్టి ఆటంకమూ లేకుండా సరఫరా చేసే బాధ్యత మాత్రం సమాజానిది. ఆ కార్మికులు, వారి కుటుంబాలు ప్రాణాలతో మిగిలి వుండేందుకు అవసరమైన ఖర్చును సైతం ప్రభుత్వమే సంక్షేమ పథకాల రూపంలో భరించాలి తప్ప యజమాని బాధ్యత ఏమీ ఉండదు. ప్రభుత్వ నిర్వహణకు అవసరమైన ధనాన్ని సేకరించడానికి ప్రత్యక్ష, పరోక్ష పన్నులను విధించడం ప్రధానమార్గం. ఎక్కువ సంపద, ఆదాయం ఉన్నవారిమీద ఆ సంపదను బట్టి, ఆదాయాన్ని బట్టి వేసేది ప్రత్యక్ష పన్ను. దానిని మాత్రం ఎప్పటికప్పుడు తగ్గించుకుంటూ వస్తున్నారు. అదే ప్రజలు చేసే ఖర్చు మీద విధించే పరోక్ష పన్నులను మాత్రం ఎప్పుడు బడితే అప్పుడు పెంచుకుంటూ పోతున్నారు. అంటే పాలనా భారం ప్రజల మీద మోపుతూ, పాలనా సౌకర్యాలు కార్పొరేట్లకు కల్పిస్తున్నారు. ఇప్పుడు ఇ.ఎల్.ఐ స్కీము ద్వారా ఆ కార్పొరేట్లు భరించవలసిన ఉత్పత్తి ఖర్చును కూడా ప్రజలే భరించే పరిస్థితి కల్పిస్తున్నారు !

## వర్షాలు కురవాలని రైతుల ప్రత్యేక పూజలు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని మైలాపూర్ గ్రామస్తులు ఆదివారం గ్రామం నుండి భాజా భజంత్రీల మధ్య పవిత్ర పుణ్య నది గోదావరి నదికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు చేపట్టి రైతులు గ్రామస్తులు ప్రత్యేక బిందెలలో గంగ జలాన్ని ఆట పాటల మధ్య డప్పుల భాజభజంత్రీల మధ్య నృత్యాలు చేస్తూ భజన పాటలు ఆలపిస్తూ. గ్రామస్తులు గంగ జలాన్ని గ్రామదేవతలైన పోచమ్మ మారెమ్మ లక్ష్మి ఆలయాలకు జలభిషేకం చేసి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.... ఆషాడ మాసం ముగియనున్న నేపథ్యంలో ఇప్పటివరకు రైతులు తమ తమ పంట పొలంలో విత్తనాలు నాటిన వర్షాలు లేక రైతులు కుదేలు పడుతున్నారు వరణ దేవుడు కరుణించి ఆరంగాళం కష్టపడే రైతులకు సమవృద్ధిగా వర్షాలు పడి పంటలకు మంచి దిగుబడి వచ్చి గిట్టుబాటు ధర కల్పించే విధంగా అంతేకాకుండా గోదా గోవు పశు పక్షి ప్రాణులకు మీరు అందేలా మంచి వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకొని గ్రామస్తులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## అడెల్లి పోచమ్మను దర్శించుకున్న ఏసీపీ రమణ గౌడ్



**చట్టం, సారంగాపూర్ :** నిర్మల్ జిల్లా లోని సారంగాపూర్ మండలం లో ప్రసిద్ధి గాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం అయిన అడెల్లి పోచమ్మ ఆలయంలో ఆదివారం హైదరాబాద్ గండిపేట నర్సింగ్ ఏరియా ఏసీబీ జీవి రమణ గౌడ్ దంపతులు తోపాటు కుటుంబ సమేతంగా వచ్చి సభ్యులు దంపతులు దర్శించు కొని ప్రత్యేక పూజలు చేసినారు. పూజలు చేపట్టిన ఏసీబీ జీవి రమణ గౌడ్ కుమారుడు పెళ్లి ఉన్న సందర్భంగా పూజలు చేసినారు. అలాగే దిలవర్ పూర్ మండల కేంద్రంలో ఉన్న ఎల్లమ్మ దేవాలయం లో కూడ ప్రత్యేక పూజలు చేసినారు. మరియు ఏసిపి జీవి. రమణ గౌడ్ కు స్వంత గ్రామం అయిన దిలవర్ పూర్ మండలం లోని బన్సపెల్లి గ్రామంలో కూడా పోచమ్మ, ఆలయంతో పాటు అన్ని గ్రామ దేవతలకు కూడ ప్రత్యేక పూజలు చేసినారు. అడెల్లి పోచమ్మ చైర్మన్ సింగం భోజగౌడ్ ఏసిపి రమణ గౌడ్ కు భారతి దంపతులకు కుటుంబ సభ్యులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేసినారు. అడెల్లి పోచమ్మ అమ్మవారి ఆలయ తీర్థ ప్రసాదాలు అందజేసినారు. రాష్ట్ర ఎసిపి జీవి రమణ గౌడ్ వెంట సారంగాపూర్ మాజీ జడ్పీటీసీ సభ్యులు నిర్మల్ కాంగ్రెస్ నాయకులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమం లో అడెల్లి పోచమ్మ దేవస్థాన చైర్మన్ సింగం భోజ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్, అడెల్లి పోచమ్మ డైరెక్టర్లు ప్రభాకర్ గౌడ్, ముస్కు నర్సారెడ్డి, జావులి లక్ష్మి, సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ అడిగి పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మహాలక్ష్మి మందిరం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మహాలక్ష్మి కాలనీలో గల శ్రీ మహాలక్ష్మి మందిరం ఆషాడ మాసం చివరి ఆదివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ప్రతి ఏడాది ఆషాడమాసంలో అమ్మవారిని దర్శించుకుని వనభోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని భక్తులు తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించామని ఆలయ పూజారి సంతోష్ శర్మ తెలిపారు.

## తెలంగాణ 'అన్నప్రసాద నైవేద్యం' బోనం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** బోనాల పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో నేడు 'బోనం నైవేద్యం' క్యాన్వాస్ చిత్రాన్ని చిత్రించి అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. మాట్లాడుతూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు పండుగలు సమాజలను, సంస్కృతిని కళావంతం చేస్తాయని, బోనాలపండుగ తెలంగాణ అస్తిత్వం, అని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నలుదిశలా వ్యాపింపజేస్తుందని అన్నారు. సి ఎం, కలలుగన్న బంగారు తెలంగాణ జాతీ పండుగ బోనాలు అధిగమిస్తోందని కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణ సుభిక్షం కావాలని, ఐక్యమత్యం సహజీవనం సుఖ సంతోషాలు పెంపొందించాలని తెలంగాణ బోనాల పండుగ ప్రపంచ వ్యాప్తంగా శాంతిని ఖ్యాతిని అందించాలని ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు. ఆర్వి ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారులు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్, రుబినారుస్తుం, సాధిక్ ఎండి రహీం, తదితరులు పాల్గొన్నారు. అందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు.

## పెద్దమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించిన భక్తులు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని గ్రామ శివారులోని శ్రీపెద్దమ్మతల్లి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆషాఢ మాసం చివరి ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో అమ్మవారి దర్శనానికి భక్తులు క్యూ కట్టారు. భక్తులు మాట్లాడుతూ తాము ప్రతి ఏడాది వస్తున్న ఆనవాయితీ ప్రకారం శ్రీపెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తున్నామన్నారు. అమ్మవారిని ఆషాడంలో ఆరాధిస్తే అంటురోగాలు ప్రబలకుండా ఉంటాయనే నమ్మకం ఉందన్నారు.

## దత్తాత్రి మందిరానికి నిధులు సమకూరుస్తా



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భైంసా మండలంలోని కుంబి దత్తాత్రి మందిరం కమిటీ సభ్యులు దత్తాత్రి మందిరం నిర్మాణం కొరకు నిధులు ఇవ్వండి అని ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఏమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పటేల్* కు కోరడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణరావు పటేల్ సానుకూలంగా స్పందిచి రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం నుండి దత్తాత్రి మందిరం నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు హిమాయత్ నగర్ పూజారి దిలీప్ కు బోస్లే నారాయణ్ రావు పటేల్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో దత్తాత్రి కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## ఆదివారం ఆషాడ బోనాలు సమర్పణ



**చట్టం రామాయంపేట :** ఆషాడం దశమి ఆదివారం కాబట్టి రామాయంపేట పట్టణంలో బోనాల సమర్పణ అంగరంగ వైభవంగా జరిగింది. బోనాలు అన్ని కులాల వారు దప దఫాలుగా సమర్పించడం విశేషం. అయినా కానీ గుడిలో కిక్కిరిసిన జనంతో అసలు ఒకరు చెప్పింది ఇంకొకరికి అర్థం కాక జనాలు ఇబ్బంది పడ్డారు. అమ్మవారిని పూలతో కరెంటు లైట్లు అంగరంగ వైభవంగా అలంకరించారు. పాలకమండలి సభ్యులు కొంతమంది వచ్చి సహాయం చేయడానికి జనాలతో వారు కూడా ఏం చేయాలని పాలు పోక ఒక సమయంలో వారు కూడా మైక్ పట్టుకొని జనాలకు సూచనలు ఇవ్వడం అక్కడ కనిపించిన దృశ్యం. మొత్తం మీద సగరులు భారీ ఎత్తున తొట్ల ఊరేగింపు ఘనంగా తీసుకొచ్చిన సంఘటన ఎన్నో ఆకర్షణలకు దారితీసింది. అలాగే దుర్గమ్ బస్తీ గొల్ల వారు తీసుకొచ్చే బోనాలు ఆడుతూ పాడుతూ తీసుకురావడం విశేషంగా ఆకట్టుకుంది, సబ్బండ కులాల వర్ణాల బోనం సమర్పణ లు డప్పు చప్పులతో దఫ లుగా తీసుకురావడం అదొక విశేషంగా పరిగణించాల్సి వస్తుంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలపడానికి, గుడిలో సహాయం చేయడానికి వారి కార్యకర్తలు పదుల సంఖ్యలో ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ పోతరాజులతో ఫోటో ఫోజులు దిగారు. మొత్తం మీద అమ్మవారికి అంగరంగ వైభవంగా పండుగ నిర్వహించడం జరిగింది.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మదన్మోహన్



**చట్టం, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించబడిన ముత్యాల పోచమ్మ బోనాలు ఉత్సవంలో, అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పలారం బండి జాతర మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు, భక్తులు, భజన బృందాలు, డీజేలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే భక్తులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ పోచమ్మ తల్లిదేవి ఆశీస్సులతో ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిలకడగా ఉండాలనీ, రైతులకు పంటలు బాగా పండాలనీ, మార్కెట్‌లో సరైన ధరలు రావాలి ఇదే నా ఆకాంక్ష అని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు, రైతుల సంక్షేమమే నాకు మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువత, వందలాది కాలనీవాసులు పాల్గొని జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శాంతియుతంగా వేడుకలు ముగిశాయి.

## బోనమెత్తిన ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఆదివారం గట్టు మైసమ్మ కు బోనాలు సమర్పించగా భైంసా పట్టణంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ చేపట్టగా స్థానిక ముథోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ బోనమెత్తి మైసమ్మకు ప్రత్యేక పూజలు చేపట్టి తమ ముక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఆషాడ మాసంలో బోనాల పండుగ శుభ సందర్భంగా కులమత బేధం లేకుండా సబ్బండ వర్గాలు అందరూ కలిసి మహిళలు పురుషులు కన్నుల పండుగగా తలపై బోనం ఎత్తుకొని భాజ భజన్తీయుల మధ్య డప్పుల వాయిద్యాలతో భక్తి భజన భావనతో మహిళలు సైతం పాటలు పాడుతూ శివశక్తుల నృత్యాలు చేస్తూ. అమ్మ మా అందరికీ సల్లంగా ఉంచు అని గట్టు మైసమ్మ వద్ద అమ్మవారికి ప్రత్యేక నైవేద్యం అసమర్పించారు కోరిన కోరికలు తీర్చే పేరు ఉన్న గట్టు మైసమ్మను భక్తులు దర్శనం చేసుకుని కానుకలు సమర్పించుకున్నారు బోనాల పండుగ అంటే పట్టణంలోని ప్రతి కాలనీ నుండి పుట్టింటి ఆడపడుచులతో పాటు మహిళ భక్తురాలతో పట్టణమంతా బోనాల పండుగ వేడుకగా భక్తి భవనతో వైభవంగా జరుపుకుంటారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వచ్చి ప్రత్యేక పూజలు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ పూజారులు పట్టణ గట్టు మైసమ్మ ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు అనంతరం పూలమాలశాలతో ఘనంగా సత్కరించారు ఈ బోనాల పండుగ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పట్టణవాసులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## నిర్మల్ రైల్వే లైన్ పై కేంద్ర రైల్వే శాఖ మంత్రి సమీక్ష



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** తెలంగాణలో రైల్వే అభివృద్ధి పనుల విషయంపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ హైదరాబాద్ పర్యటనలో భాగంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కేంద్ర మంత్రిని కలిసారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నుండి ఆదిలాబాద్ వయా నిర్మల్ రైల్వేలైన్ పనుల పురోగతి పై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సమీక్ష నిర్వహించారు. రైల్వే లైన్ సర్వే పూర్తి అయిందని, నెల లోగా దీనికి సంబంధించిన పూర్తి డి పి ఆర్ ను రైల్వే బోర్డుకు పంపాలని అధికారులను కేంద్ర మంత్రి అదేశించారు. తెలంగాణలో రైల్వేలైన్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి అన్నారు. ఆర్మూర్ నుండి ఆదిలాబాద్ వయా నిర్మల్ రైల్వేలైన్ కు ప్రాధాన్యతగా త్వరలో ఆర్థిక అనుమతులు మంజూరు చేస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తెలిపారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి రైల్వే అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్ ప్రభుత్వ గురుకుల కళాశాలను సందర్శించిన నాయకులు




**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పిప్రి రోడ్డులో గల వేల్పూర్ కు సంబంధించిన ప్రభుత్వ గురుకుల కళాశాలను ఆదివారం రోజు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రేమ్ కుమార్, అధ్వర్యంలో నిన్న ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న నిజాంసాగర్ మండలం అరెపల్లి గ్రామనికి చెందిన సంతోష్, అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సందర్భంగా కళాశాలను సందర్శించారు. అక్కడ ఉన్న అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రధాన కారణం ఇక్కడి పాలకులు, అధికారులు అని ఎందుకంటే విద్యార్థులకు సరైన సౌకర్యాలు, నాణ్యమైన విద్య అందించలేక అణగారిన వర్గాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, పిల్లలు చదువుచున్న పాఠశాలలు, కళాశాలలు అగ్రవర్ణాల అయిన స్థానిక ఎమ్మెల్యే పేద విద్యార్థులను పట్టించుకోకుండా కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, అధికార పార్టీ ప్రతినిధి వినయ్ రెడ్డి, ప్రతిపక్ష పార్టీ నాయకులు జీవన్ రెడ్డి, కానీ ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు కాబట్టి అది 100% ప్రభుత్వ హత్యగా భావిస్తున్నాం అని అన్నారు. కాబట్టి దీనిపై జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు స్పందించి విద్యార్థి ఆత్మహత్యకు గల కారణం అయిన పరిస్థితిని వెంటనే విచారణ జరిపి కుటుంబానికి 20,00,000 లక్షలు రూపయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి అని జేఏసీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాజేశ్వర్, రమేష, ఉపాధ్యక్షులు ప్రశాంత్, వేల్పూర్ మండల అధ్యక్షుడు మహేష్, మోర్తాడ్ మండల అధ్యక్షులు ఉమేశ్, మాక్లూర్ మండల అధ్యక్షులు కిషన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలన్నీ కైవసం చేసుకొని



**చట్టం భైంసా :** స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా కార్యశాల సమావేశంలో ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్ అన్నారు. అనంతరం నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్. మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ స్థానిక సంస్థలన్నీ కైవసం చేసుకొని, నిర్మల్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేస్తామని ముథోల్ శాసన సభ్యులు పవార్ రామరావు పటేల్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పేర్కొన్నారు. బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా కార్యశాల నిర్వహించారు. ఈ కార్యాశాలకు ముఖ్య అతిథిగా ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామ చంద్ర రెడ్డి, నిర్మల్ ప్రభారి భస్వపురం లక్ష్మీ నర్సయ్య హాజరై, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై బీజేపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పక్కా ప్రణాళికలతో స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రామ రావు పటేల్ బీజేపీ నాయకులనుద్దేశించి, మాట్లాడుతూ... నిర్మల్ జిల్లాలోనీ మూడు నియోజక వర్గాల్లో బీజేపీ నాయకులు ఇంటింటికి వెళ్లి మోదీ 11ఏళ్ల పాలనపై ప్రజల్లో చైతన్య పరచాలని సూచించారు. బూత్ శక్తి కేంద్రాల వారిగా సమీక్షలు నిర్వహించి, బీజేపీ పాలన ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. నిర్మల్ జిల్లాలోని అన్నీ మండలాల్లో జడ్పీటీసీ లు గెలిచి చేసుకొని జిల్లా పరిషత్ చైర్మన్ ను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లా ఇంద్ర కరణ్ రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్ రెడ్డి, మేడి సేమ్మే రాజు, పడిపెల్లి గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.మల్లికార్జున్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, రాజేందర్ రెడ్డి, సత్యంచంద్ర కాంత్, జిల్లా నాయకులు అలివేలు మంగ, సుష్మా రెడ్డి,దశరథ్ పోశెట్టి, రాజేందర్, రాచకొండ సాగర్, కమల్ నయన్, తలోడ్ శ్రీనివాస్, కుమ్మరి వెంకటేష్, అరుణ్ లాల్, రమేష్, జిల్లాలోని మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పీటీసీ లు,బీజేపీ నాయకులు కార్యకర్తలు పట్టణ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మవీధి బోనాల ఉత్సవాలు



**చట్టం నిజామాబాదు :** నిజామాబాదు నగరంలోని కోటగల్లి మైసమ్మవీదిలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కోటగల్లి వాసులు డప్పు వాయిద్యాల మధ్య ప్రతి ఇంటి నుండి బోనం తీసి మైసమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి సమర్పించారు.. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మేకలు బలిచ్చారు. పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, నగర మహిళా సంఘం మాజీ అధ్యక్ష కార్యదర్శులు బల్ల లక్ష్మిభాయి, వాసం జయ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో మైసమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తామని ఈ సందర్భంగా రాజేశ్వరి, లక్ష్మిభాయి చెప్పారు.

## కవి డాక్టర్ రెడ్ల బాలాజీకి నంది అవార్డు ప్రధానం




**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని ఇలేగం గ్రామానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, మోటివేషన్ స్పీకర్ డాక్టర్ రెడ్ల బాలాజీ కు తెలుగు సాహిత్యరంగానికి అందిస్తున్న విశేష కృషికి గుర్తింపుగా జాతీయ స్థాయి భారత విభూషణ్ అవార్డు బంగారు నంది గోల్డ్ మెడల్ లను అందుకున్నారు. ఈ అవార్డు లను శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక మరియు శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిల్మ్ భవన్ వేదికగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రదానం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ దూడపాక శ్రీధర్, ఇతర జాతీయ స్థాయి కవులు బాలాజీ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మరియు సాహితీ అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వారిలో రెడ్ల భువనేశ్వరి, కె.దేవి ప్రియ, వర్ష, అనిల్, వినాయక్, వినాయక్ ప్రసాద్, బాజీరావు,వాడేకార్ లక్ష్మణ్,చక్రధర్, నరేష్, విజయ్ కుమార్‌లు ఉన్నారు. డాక్టర్ బాలాజీ ఎన్నో మోటివేషన్ వక్త కవితలు, సాహిత్య రచనలతో నేటి యువతలో చైతన్యం నింపుతూ, తెలుగు భాష వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. ఆయనకు ఈ అరుదైన గుర్తింపులు రావడం చాలా గర్వకారణమని అభినందిస్తూ సాహిత్యవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# తెలంగాణలో గ్రామీణ వైద్య సంక్షోభం

**చట్టం, నిర్మల్ ప్రతినిధి:** తెలంగాణలోని పల్లె ప్రాంతాల్లో వైద్య సేవలు అందక, ఖరీదైన చికిత్సలు సామాన్యులకు అందుబాటులో లేక పేద ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న బాధాకరమైన సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ తీవ్రమైన పరిస్థితుల్లో, గ్రామీణ ప్రాంతాలకు దశాబ్దాలుగా ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ, ప్రజలకు ఆత్మీయులుగా మారిన ఆర్ఎంపీ (నమోదిత వైద్య సేవకులు) మరియు పీఎంపీ (ప్రాథమిక వైద్య సేవకులు) వైద్యులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఒకవైపు, పట్టణ ప్రాంతాల్లోని పెద్ద ఆసుపత్రుల నుండి తీవ్రమైన ఒత్తిడి మరోవైపు వారి మనుగడను ప్రమాదంలో పడేస్తోంది. ఇది కేవలం ఆర్ఎంపీ/పీఎంపీల సమస్య మాత్రమే కాదు, పల్లె ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్ద ముప్పుగా మారుతోంది. పట్టణాల్లోని పెద్ద, బహుళ సేవలు అందించే ఆసుపత్రులు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి, లాభాలు సంపాదించుకోవడానికి పల్లె ప్రాంతాల్లోని ఆర్ఎంపీలను నిరంతరం వేధిస్తున్నాయన్న ఆరోపణలు బలపడుతున్నాయి. రోగులను తమ ఆసుపత్రులకు పంపాల్సిందిగా కోరుతూ, నిరంతరం ఫోన్లు చేస్తూ ఆర్ఎంపీలను ఇబ్బంది పెడుతున్నారు. గ్రామాల్లో ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తగానే, మొదట ఆర్ఎంపీల వద్దకే వెళ్లడం సాధారణం. అలాంటి రోగులను, ముఖ్యంగా తీవ్రమైన కేసులను తమ పెద్ద ఆసుపత్రులకు పంపాల్సిందిగా ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఈ 'వ్యాపార' ఎత్తుగడలో భాగంగా, ఆ పెద్ద ఆసుపత్రి వైద్యులు తమ వ్యాపారం వృద్ధి చెందిన తర్వాత, నైతికం కాని పద్ధతిలో **జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ)**ల ద్వారా ఆర్ఎంపీలపై దాడులు చేయించి, నిబంధనలకు విరుద్ధంగా కేసులు నమోదు చేయిస్తున్న సందర్భాలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి. ఈ రకమైన చర్యల వల్ల ఆర్ఎంపీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, తమ వృత్తిని కొనసాగించలేక ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి, పల్లె ప్రాంతాల్లో ఆర్ఎంపీలు లేకపోతే, ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉండదు, తద్వారా ఆ పెద్ద ఆసుపత్రి వైద్యులు కూడా రోగులను సంపాదించుకోలేరన్న నిజాన్ని



విస్మరిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఆ తర్వాత మరుగున పడటం కూడా ఆర్ఎంపీల సమస్యలను మరింత తీవ్రం చేస్తున్నాయి. పల్లె రోగులకు ఎవరు సరైన వైద్యం అందిస్తున్నారు, ప్రస్తుత ప్రభుత్వ వైద్య వ్యవస్థలేనా లేక ఆర్ఎంపీలు నిజంగా ప్రజలను దోచుకుంటున్నారా అనేది ప్రభుత్వం తేల్చాల్సిన బాధ్యత. ఎన్నికల సమయంలో మాత్రమే ఆర్ఎంపీలకు గుర్తింపు ఇస్తామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని వాగ్దానాలు చేసి, ఆ తర్వాత వారిని పూర్తిగా విస్మరించడం పట్ల ఆర్ఎంపీలు తీవ్ర నిరాశలో ఉన్నారు. ప్రభుత్వం నుండి తగిన మద్దతు లేకపోవడం వల్ల ఆర్ఎంపీలు అనేక ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోజురోజుకు అనేక జిల్లాల్లో డీఎంహెచ్ఓలు, భారత వైద్య సంఘం (ఐఎంఏ) యూనియన్ల ఒత్తిడికి లొంగి, ఆర్ఎంపీ/పీఎంపీ వైద్యులపై కేసులు నమోదు చేయడం, దాడులు చేయడం నిత్యకృత్యంగా మారింది. ఇది పల్లె వైద్య సేవలకు తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే గ్రామీణ, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలు ఎలా జీవించగలరన్న ప్రశ్న తలెత్తుతోంది. ప్రాథమిక చికిత్స అందించే ఆర్ఎంపీలు లేకపోతే, తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారు లేదా ప్రమాదానికి గురైనవారు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకునేలోపు ప్రాణాలను నిలబెట్టుకోగలరా అనేది తీవ్ర సందేహాన్ని కలిగిస్తోంది. చిన్నపాటి ప్రమాదాలు జరిగినప్పుడు, పెద్ద ఆసుపత్రి వైద్యులు పల్లె ప్రాంతాలకు వచ్చి ప్రాథమిక చికిత్స అందించడం అసాధ్యం. ఆసుపత్రికి తరలించే లోపు అందించాల్సిన తక్షణ వైద్య సహాయం ఆర్ఎంపీల ద్వారానే లభిస్తుంది. ఈ క్లిష్ట పరిస్థితులను ఆర్ఎంపీలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ సమస్యపై స్పందించి, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కీలక నిర్ణయాలు తీసుకోవాలని ఆర్ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు. ఐఎంఏ ఒత్తిళ్లకు లొంగకుండా, డీఎంహెచ్ఓల దాడులను ఆపివేయాలని వారు కోరుతున్నారు. ఆర్ఎంపీ/పీఎంపీ వైద్యులకు అధికారికంగా ఒక ఆర్డినెన్స్ జారీ చేసి వారిని చట్టబద్ధంగా గుర్తించాలని ఆర్ఎంపీల సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. గ్రామాలలో ఆర్ఎంపీ/పీఎంపీలు లేనిది ప్రజలు జీవించలేరన్న వాస్తవాన్ని ప్రభుత్వం గ్రహించి తక్షణమే ఈ అంశంపై లోతుగా ఆలోచించాలి. ఒకవేళ ఆర్ఎంపీలకు అధికారిక గుర్తింపు ఇవ్వలేని పక్షంలో, ప్రత్యామ్నాయంగా పల్లె వైద్య సేవలను బలోపేతం చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసి, పల్లె వైద్యులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో, పల్లె ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారి, ప్రాణనష్టాలు పెరిగే ప్రమాదం ఉందని, తద్వారా రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ కుప్పకూలే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. **వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**

## వసతి గృహ సంక్షేమ అధికారులు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం కొల్చారం :** వసతి గృహ సంక్షేమ అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యార్థుల ఉన్నత విద్యా ప్రమాణాలే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం కుల్చారం మండలం బీసీ వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, స్టోర్ రూమ్, మెనూ, వసతి గృహంలో మరుగుదొడ్ల పరిశీలించారు. వసతి గృహ నిర్వాహన తీరు ను పర్యవేక్షించిన అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని, కొత్తగా చేరిన విద్యార్థులతో ఐకమత్యంగా మెలుగుతూ వారిని వసతి గృహనికి అలవాటయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని, కొత్తగా చేరిన విద్యార్థుల పై దృష్టి పెట్టి విద్యార్థులతో కలిసి పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యతో పాటు క్రీడలపై ఆసక్తిని కల్పిస్తూ కొత్తగా చేరిన విద్యార్థుల పట్ల దృష్టిపెట్టాలన్నారు. ఆరోగ్యంతో పాటు పరిశుభ్రత నిర్వహణ నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతినెల వైద్య శిబిరం ఏర్పాటు చేయించాలన్నారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా శానిటేషన్ చేపట్టి చెత్తను తొలగిస్తూ అహ్లాద కరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయా లన్నారు. కొత్త మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులతో సమీక్షించాలన్నారు. కలెక్టర్ వెంట బీసీ వసతి గృహ వార్డెన్ ఉమ, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల జిల్లా ఫోరం అధ్యక్షుడిగా చందుపట్ల రాజిరెడ్డి




**చట్టం/పరకాల :** నర్సంపేట మార్కెట్ నందు వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ మీటింగ్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మార్కెట్ కమిటీ చైర్మన్ లందరూ పరకాల మార్కెట్ చైర్మన్ అయినటువంటి చందుపట్ల రాజిరెడ్డి ని ఏకగ్రీవంగా ఉమ్మడి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షుడిగా గంట సంజీవరెడ్డి, జనరల్ సెక్రెటరీగా బనుక శివరాజ్, ఉపాధ్యక్షులుగా రేగా కళ్యాణి, రావుల హరీష్ రెడ్డి , ఇస్లావత్ సుధాకర్కార్యదర్శిగా నల్ల ఆండాలు ఎన్నిక కావడం జరిగినది ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా చైర్మన్ ల ఫోరం అధ్యక్షుడు చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన జిల్లాలోని అన్ని మార్కెట్ కమిటీల చైర్మన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది, వరంగల్ జిల్లాలోని మార్కెట్ ల యొక్క సమస్యలు పరిష్కారానికి మరియు అభివృద్ధి కొరకు అందరీ సహాయ సహకారాలు మరియు సూచనలు తీసుకుంటూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటూ ముందుకు సాగుతానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జనగామ చైర్మన్ బనుక శివరాజ్, చిట్యాల చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, ఆత్మకూరు చైర్మన్ బీరంసునందా సుధాకర్ రెడ్డి, ములుగు చైర్మన్ రేగ కళ్యాణి, స్టేషన్ఘన్పూర్ చైర్మన్ జూలకుంట్ల లావణ్య, మహబూబాబాద్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, నెక్కొండ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కొడకండ్ల చైర్మన్ నల్ల ఆండాలు, పాలకుర్తి చైర్మన్ లావుడియ మంజుల, చర్యాల చైర్మన్ నల్ల నాగుల శ్వేత, తొర్రూర్ చైర్మన్ హనుమాన్ల తిరుపతి రెడ్డి,భూపాలపల్లి చైర్మన్ గుంటొజు కిష్టయ్య, వర్ధన్నపేట వెంకటయ్య పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 416వ రోజు అన్నదాన కార్యక్రమం



**చట్టం /పరకాల :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం , హనుమకొండ జిల్లాకు చెందిన ఎస్.కె సర్దార్ తాహెర దంపతుల కుమారుడు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు " ఎస్.కె ముస్తఫా భార్య సానియా పుట్టిన రోజు " సందర్భంగా ఎస్.కె ముస్తఫా సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో ఉన్న చిన్నారులకు 416 వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.కె తాహెరా ఎస్.కె ముస్తఫా ఎస్కే సానియా , ఎస్.కె రిజ్వాన్ యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవి కుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాకతీయ స్టడీ సర్కిల్ శిక్షణకు ఫలితం... జితేందర్‌కు టాప్ ర్యాంక్



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** ఇటీవల ప్రకటించిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ర్యాంకు సాధించిన ముడవత్ జితేందర్ చౌవన్‌ను కాకతీయ స్టడీ సర్కిల్ డైరెక్టర్ నీరటి మచ్చేందర్ ప్రత్యేకంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో పేరుపొందిన మాసబ్ ట్యాంక్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో సీటు పొందడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మచ్చేందర్ మాట్లాడుతూ...విద్యార్థుల విజయానికి వారి తల్లిదండ్రుల సహకారం అత్యంత కీలకం. పిల్లల విద్య పట్ల వారు చూపించే శ్రద్ధే భవిష్యత్‌ను ప్రభావితం చేస్తుంది. ప్రతి తల్లిదండ్రి ఇదే విధంగా ప్రోత్సహించాలన్నారు.విజేత జితేందర్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ నా విజయానికి కారణం కాకతీయ స్టడీ సర్కిల్‌లో పొందిన శిక్షణే. ఇక్కడి మెంటార్లు ఇచ్చిన మార్గదర్శకంతోనే నేను ఈ స్థాయికి వచ్చానని భావిస్తున్నానని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు, స్టడీ సర్కిల్ టీం, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## నీతి లేని నీటి రాజకీయం



తెలంగాణ "నీళ్లు" నినాదానికి కట్టుబడి ఉన్నామని రాష్ట్రానికి రావాల్సిన నీళ్ల వాటా, తెలంగాణ ప్రయోజనాల విషయంలో తగ్గే ప్రసక్తే లేదని రేవంత్ రెడ్డి చాలా బహిరంగ సభలో చెప్పిండ్రు. సోనియా ఇచ్చిన తెలంగాణలో అన్యాయానికి చోటే లేదని, ఏ రూపంలో వచ్చిన అన్యాయాన్ని అడ్డుకుంటామని చెప్పారు. నీళ్ల విషయంలో ఏపీ తీరుపై వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధమని అన్నారు. ఇరు రాష్ట్రాల్లో కలిసి కేంద్రం సమక్షంలో తాడోపేడో తేల్చుకుందామని ఉడుం పట్టుతో వెళ్లారు. నీళ్ల పంచాయితీకి కారణం గత బిఆర్ఎస్ చేసిన ఘనకార్యమే అని ప్రకటించారు. కేసీఆర్ సంతకం తెలంగాణ ప్రజలకు మరణ శాసనమయిందని అన్నారు. రాయలసీమకు నీళ్ల కోసం గత ఏపీ మాజీ సీఎం జగన్ తో కలిసి కేసీఆర్ సంతకం చేయడం వల్లే కనకచర్లకు కారణమైందని ఆగ్రహించారు. చంద్రబాబు బనకచర్ల పై చేస్తున్న ప్రకటనలతో సీఎం రేవంత్ రెడ్డి విభేదించి నీళ్ల పంచాయితీని ఢిల్లీ పెద్దల వరకు తీసుకెళ్లిండ్రు.. చివరకు ఢిల్లీ వేదికగా రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో జరిగిన భేటీలో సీఎం రేవంత్ రెడ్డి, సీఎం చంద్రబాబు కీలక విషయాలపై చర్చించారు. భేటీపై అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి తాజా అంశాలను బయటపెట్టిండ్రు. అసలు బేటిలో ఏపీ గోదావరిబనకచర్ల విషయాన్ని పెట్టలేదన్నారు. బనకచర్ల కడతామని ఏపీ మీటింగ్ లో చెప్పలేదు. అలాంటప్పుడు అది కట్టొద్దని మేం ఎలా అంటాం. ఈ మీటింగ్ లో నాలుగు ప్రధాన అంశాలు మాత్రమే ప్రస్తావనకు వచ్చాయని చెప్పిండ్రు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు గోదావరి, కృష్ణా నదుల నీటి వాటాల్లో ఉన్న సమస్యలపై ముందుగా ఇంజినీర్లు, అధికారులతో కమిటీ వేయాలని నిర్ణయించాం. ఆ కమిటీలో సమస్యలను గుర్తించి, వాటిపై చర్చించిన తర్వాత మిగతా వాటిని సీఎంల స్థాయిలో చర్చిస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఇరు రాష్ట్రాల సీఎంల భేటీలో పరిష్కార మార్గం మాత్రం కనిపించలేదని తెలుస్తోంది. ఇప్పటివరకు రేవంత్ రెడ్డి చేసిన హడావుడి వేదంతా ఒక్కసారిగా చల్లారిపోయినట్లే అయింది. ఆషామాషీగా బనకచర్లకు అనుమతులు రానివ్వం.. బనకచర్ల పై ప్రధాని, కేంద్రమంత్రులను కలిసి అడ్డుకుంటామని చెప్పిండ్రు. కేసీఆర్, జగన్ కలిసి రాయలసీమక గోదావరి నీళ్లు తరలిస్తామన్నారని అన్నారు. మరోపక్క తెలంగాణకు కౌంటర్ గా సముద్రంలోకి వృథాగా పోయే జలాలనే వినియోగిస్తామని, తెలంగాణలోకు అవసరమైతే ప్రాజెక్టులు పట్టుకోవచ్చని చంద్రబాబు స్పష్టం చేసిండ్రు. ఇరు రాష్ట్రాల సీఎంల అభ్యర్థి తర్వాత నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయమే జరిగిందని ఇరిగేషన్ నిపుణులు, ప్రతిపక్షాలు మండిపడ్డాయి చంద్రబాబుకు అనుకూలంగానే మీటింగ్ కొనసాగిందన్న విమర్శలు రివ్వున పైకి లేచినాయి. తెలంగాణకు నీళ్ల న్యాయం జరిగే పరిస్థితి కనిపించేటట్టు లేదని విశ్లేషకుల మాట కూడా. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి బనకచర్లతో తెలంగాణకు జరిగే నష్టాన్ని, అన్యాయాన్ని వివరించి, కేంద్ర ఆధ్వర్యంలో జరిగే పంచాయతీలో పటాపంచలు చేస్తామనుకున్నా న్యాయాన్ని కప్పిపుచ్చినట్లే అయిందని తెలుస్తోంది. పోలవరం బనకచర్లప్రాజెక్టుపై వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తగినంత నీళ్లులేకుండా నీటిని మళ్లించడం సాధ్యం కాదని జగన్ అన్నారు. పోలవరం నీటి నిల్వ సామర్థ్యాన్ని నిర్ధారించకుండా బనకచర్ల ప్రాజెక్టును కట్టాలనుకోవడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. పోలవరం ఎత్తు విషయంలో చంద్రబాబు రాజీపడ్డారని, 45.72 అడుగులు ఎత్తు నుంచి పోలవరాన్ని 41.72 అడుగులకు తగ్గించారని అన్నారు. తగినంత నీటి నిల్వలు లేకుండా బనకచర్ల ప్రాజెక్టు ద్వారా నీళ్లను మళ్లించడం సాధ్యం కాదని, మిగులు జలాలు లేకుండా బనకచర్ల నిర్మాణం సాధ్యం కాదని అన్నారు. ఏపీకి ఇంద్రావతి నుంచి రావాల్సిన నీళ్లు రావడం లేదని, కేంద్రం మద్దతుతో ఛత్తీస్ ఘడ్ నీటిని నిలిపేసిందన్నారు. ప్రాణహిత నుంచి నీళ్లు రావడం ప్రశ్నార్థకంగా మారిందన్న జగన్... పోలవరం ఎత్తు తగ్గితే నీటికి కృష్ణాకు తరలించే అవకాశం లేదని చెప్పారు. మిగులు జలాలు లేకుండా బనకరచర్ల ఎలా నిర్మిస్తారని, ఎలా నీళ్లు తరలిస్తారని, ఎనభై వేల కోట్ల ప్రజాధనం వృధా కాదా? అని ప్రశ్నించారు. సాధ్యం కాని ప్రాజెక్టులతో చంద్రబాబు ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ బి.ఆర్.ఎస్ కూడా ఘాటుగానే రిప్లై ఇచ్చింది. ఇప్పటివరకు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి అసలు ముసుగు బయటపడిందని విమర్శించింది. గురువు చంద్రబాబుకు గురుదక్షిణగా గోదారి జలాలను దారధత్తం చేసేందుకే మగ్గు చూపారని ఆగ్రహించారు. బనకచర్లపై చర్చ విఫలమైంది కాబట్టే... భేటీలో బనకచర్ల చర్చనే రాలేదని సీఎం రేవంత్ రెడ్డి బు కాయిస్తున్నారని బీఆర్ఎస్ తీవ్రంగా విమర్శిస్తోంది. ఇక నీళ్ళు, నిధులు, నియామకాలు కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు నీళ్ల న్యాయం జరగలేదని.. పలువురు విశ్లేషకులు, మేధావులు, పాలు సంఘాలతో పాటు యావత్తు తెలంగాణ సమాజం ఉగ్రుతులోగుతోంది. నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లేమో చంద్రబాబుకు వెళ్లిపోయాయి.

{ పట్ట. హరి ప్రసాద్, జర్నలిస్ట్ } [ 8790843009 ]

## అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లక్ష్యం



**చట్టం/ పరకాల :** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ 13వ వార్డ్ పరిధి లో పాస్టర్ బొచ్చు ప్రకాశం ఇంటి ఆవరణలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో వార్డ్ పరిధిలోని సమస్యలపై సమన్వయ కమిటీ సభ్యుల దృష్టికి పట్టణ కమిటీ దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగలరని తెలియజేయడమైనది ఈ సమావేశంలో 13వ వార్డు ఇంచార్జ్ మెరుగు శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిధులుగా పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ పరకాల పట్టణాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అభివృద్ధి దిశలో నడిపించుటకు అనేక నిధులతో పరకాలను అభివృద్ధి పనులు చేపిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో త్వర త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష చేసి ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించడమే ఎమ్మెల్యే ఏకైక లక్ష్యంగా పనులు చేయించడం జరుగుతుంది. అదేవిధంగా పరకాల పట్టణాన్ని విద్యా వైద్య పరిశ్రమలు వ్యాపార వాణిజ్య రంగాలలో ముందు ఉంచాలని ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు పట్టణంలోని డ్రైనేజీ సమస్య సిసి రోడ్లు నిర్మాణం చేపించుటకు అనేక నిధులు తీసుకొచ్చి పట్టణాన్ని డ్రైనేజీ సమస్య నుంచి తొలగించడానికి ప్రత్యేక నిధులతో పరకాల పట్టణం అన్ని వార్డులలో డ్రైనేజీ శిష్యాన్ని నిర్మాణం చేయుటకు చేపిస్తున్నారు మరియు ఇందిరమ్మ ఇళ్లల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా బిల్లులు త్వర త్వరగా అందించుటకు అధికారులతో మాట్లాడి పేదవాడి ఇంటికల నెరవేరాలని బిల్లులు ఇప్పించడం జరుగుతుంది. ఎప్పుడు వర్గాల ఎమ్మెల్యే పేద ప్రజల కోసం నిత్యం పేదవాడి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. సరిత, మరియు బొచ్చు జెపి, బొచ్చు జితేందర్, బొచ్చు శ్రీధర్, బొచ్చు బాబు, బొచ్చు మహేందర్, మెరుగు శ్రీనివాస్, మామిడి సురేష్, బాలాజీ వేణు, నామాల సురేష్, ఎండి హాజీ, కరుణాకర్, బొచ్చు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చిట్యాల విజేందర్ రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ భవన్ సిద్దిపేటలో జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గాడి పల్లి తిరుపతి రెడ్డి హాజరైనారు జిల్లా కమిటీ సమావేశంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన జగదేవ్ పూర్ మండల జిల్లా కౌన్సిలర్ కొత్తోజు సోమాచారి కి జిల్లా కమిటీ పక్షాన నివాళులర్పించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గాడిపల్లి తిరుపతిరెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పి ఆర్ సి ని 40 శాతం ఫిట్మెంట్ తో జులై 2023 నుండి వెంటనే ప్రకటించాలని, బదిలీలతో కూడిన ప్రమోషన్ షెడ్యూల్ ను విడుదల చేయాలని, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్, ఫైనల్ పేమెంట్ లను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు చిట్యాల విజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన వర్క్ అడ్జస్ట్మెంట్ జాబితాలను బహిర్గత పరచక పోవడం వలన అక్రమ వర్క్ అడ్జస్ట్మెంట్ జరిగిందనే అనుమానాలకు తావిస్తుందని వెంటనే బహిర్గత పరిచి జిల్లా విద్యాశాఖ అధికారి సైట్లో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన విధంగా పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం ప్రతి నెల 700 కోట్ల రూపాయల నిధులను ప్రతి నెల విడుదల చేసి పెండింగ్ బిల్లులు చెల్లించాలని అన్నారు. ఇట్టి సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు తిరుపతి, జానకి రాములు, జమీర్, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, మల్లేశం, కార్యదర్శులు సత్యనారాయణ, రాంరెడ్డి, శివాజీ, సత్యకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దర్శనానికి బారులు తీరిన జనాలు



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని నల్ల పోచమ్మ దేవాలయం వద్ద ఆషాడ మాసం చివరి ఆదివారం కావడంతో నల్ల పోచమ్మ దర్శనానికి బారులు తీరిన జనాలు. అమ్మవారి దర్శనానికి దాదాపుగా మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుంది అని భక్తులు అన్నారు. భక్తులు కోరిన కోరికలు తీరుతాయని అమ్మవారిని బ్రతుకుతున్నామని తెలిపారు. సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక బోనాలు నైవేద్యాలను సమర్పించారు. దాదాపుగా 40 నుంచి 50 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. వనభోజనాలతో ఆలయ ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది.

## షాద్ నగర్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ చెస్ దినోత్సవ వేడుకలు




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** ప్రపంచ చెస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆదివారం షాద్‌నగర్ చెస్ అకాడమీ ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. చెస్ మాస్టర్ జగన్ ఆధ్వర్యంలో చిన్నారులతో పాటు పలువురు చదరంగం క్రీడాకారులు పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు చదరంగం పోటీలు నిర్వహించగా,వివిధ వయస్సు వర్గాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో మెరుగైన ప్రదర్శన చేసిన విజేతలకు చెస్ మాస్టర్ జగన్ గోల్డ్ మెడల్స్ అందజేశారు. విజేతలలో ఆనందోత్సాహాలు వెల్లివిరిచాయి.చదరంగం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ మాస్టర్ జగన్ మాట్లాడుతూ...చదరంగం కేవలం ఆట కాదు,అది మానసికాభివృద్ధికి దోహదపడే విద్య. ఈ ఆట ద్వారా పిల్లల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, సమస్యల పరిష్కార సామర్థ్యం పెరుగుతాయి.చదరంగంలో ప్రావీణ్యం సాధించడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. చదరంగం క్రీడను ప్రతి చిన్నారికి పరిచయం చేసి, ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారుల తల్లిదండ్రులు, చెస్ అకాడమీ సభ్యులు, స్థానిక ప్రతినిధులు సంఘీభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో చదరంగం పట్ల ఉన్న ఆసక్తిని చూసి అందరూ హర్షం వ్యక్తం చేశారు.షాద్ నగర్ చెస్ అకాడమీ తరఫున ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## భజన ,నాటక ,సంగీత "గురువులకు" ఘనంగా వందనం



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** భారతీయ సంస్కృతిలో గురువు స్థానం అత్యున్నతమైనది. "మాతా, పితా, గురుః, దైవం" అనే విధంగా గురువును జీవితం యొక్క మార్గదర్శిగా పేర్కొంటారు. ఈ దిశగా, గురుపౌర్ణమిని పురస్కరించుకుని షాద్‌నగర్ సమీపంలోని కొత్తూర్‌లో శ్రీవాణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం రోజున గురువులకు వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం అద్యంతం ఆధ్యాత్మికత, భావోద్వేగంతో సాగింది. భజన, నాటక, సంగీత కళల పునాదులైన ప్రథమ గురువులను స్మరించుకునే వేళగా నిలిచింది. కీర్తిశేషులు బ్రహ్మానంద చారి, గంగన్న గౌడ్, ప్రేమానంద చారి వంటి ప్రముఖుల సేవలను గుర్తుచేస్తూ సభ ప్రారంభమైంది.ఈ సందర్భంగా సంగీత, తబలా, హార్మోనియం వంటి కళాశాఖల్లో విశేష కృషిచేసిన గోవిందు సంగారెడ్డి, రామచంద్రాచార్యులు, చింతామణి తల్వార్, మనోహరా చారి లాంటి ప్రముఖ కళా గురువులను సన్మానించారు. శాలువాలు కప్పి, సన్మాన పత్రాలను అందజేశారు. వీరి శిష్యులు రాష్ట్రస్థాయిలో పేరొందిన కళాకారులుగా ఎదగడం గర్వకారణంగా నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీవాణి సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ..."గురు బ్రహ్మ, గురు విష్ణుః గురు దేవో మహేశ్వరః..." శ్లోకాన్ని ఉటంకిస్తూ, "మా సంస్థ ధ్యేయం కళలకు ఆధ్యాత్మికతను మిళితం చేసి సమాజాన్ని చైతన్యవంతం చేయడం. ఈ మార్గాన్ని చూపినవారే మా గురువులు. ఈ గురువందన కార్యక్రమం వారి పట్ల ఉన్న కృతజ్ఞతకు ప్రతిరూపం" అన్నారు. గురువుల సేవలను ప్రస్తావిస్తూ అభినందనలు తెలియజేశారు.కళాప్రదర్శనల సమయంలో శ్రీవాణి సంస్థ శిక్షణతో విద్యార్థులు భక్తిగీతాలు ఆలపించారు. చిన్న నాటికలు, సాంప్రదాయ నృత్యాలు ప్రదర్శించి గురువుల పట్ల వినయాన్ని చాటారు. వీటి ద్వారా ప్రేక్షకులు ఉత్సాహభరితంగా స్పందించారు.ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థుల చేతులమీదుగా గురువులకు పుష్పాంజలి సమర్పించడం హృదయంగా సాగింది. గురుపౌర్ణమి సందర్భంగా ఇలాంటి కార్యక్రమాల ద్వారా సంస్కృతిని, గురు గౌరవాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే శ్రీవాణి సంస్థ ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.శ్రీవాణి సంస్థ గురుపౌర్ణమి వేళ నిర్వహించిన ఈ కార్యక్రమం గురు శిష్య పరంపర గౌరవాన్ని చాటిచెప్పే అద్భుత వేదికగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి లక్ష్మీనారాయణ, సట్టి గోపాల్ రెడ్డి, కొండకింది శ్రీనివాస్ రెడ్డి, షాద్‌నగర్ మాజీ జెడ్పిటిసి వెంకట్రామ్ రెడ్డి, శంషాబాద్ ఎంపీపీ ఎల్లయ్య, పరంధాములు గౌడ్, హరీష్ శర్మ, భవానీ జగదీశ్వర రెడ్డి, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాను పోలీసులు అరికట్టాలి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేటలో గంజాయి రవాణాను అరికట్టేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు చెందిన మహిళను అతని అల్లుడు ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కారుతో గుద్ది హత్య చేయడంతో కుటుంబం సభ్యులు 26 రోజులు ఉన్న పసిపిల్లతో వీధిన పడటంతో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ సిద్దిపేటలో గంజాయి మత్తుకు జల్సాలకు అలవాటు పడిన కొందరు మానవత్వం మరిచి హత్యలు చేస్తున్నారు అని అన్నారు. డబ్బుల కోసం అతను మార్చిన అల్లుడు జైలుకు వెళ్లడంతో కుటుంబం వీధిన పడిందని అన్నారు. విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా చేయూతను పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందించాను అని అన్నారు. హత్య చేయడంతో నేరస్థుడు జైలుకు వెళ్లాడని ఆయన భార్య మాత్రం 21 రోజుల పసిపిల్లతో దిక్కుతోచని స్థితిలో ఉంది అని అన్నారు. నేరం చేసే వారి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది అని అతను చేసిన నేరానికి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ఆ కుటుంబానికి మరింత న్యాయం చేసేందుకు విషయాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ గారి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తా అని అన్నారు. మరోసారి నేరం చేయాలంటే భయపడేలా పోలీసులు కఠినంగా వ్యవహరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆలకుంట మహేందర్ సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగపుత్ర ఆధ్వర్యంలో బోనాల పండుగ

చట్టం బీర్కూర్ : కామరెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో ఆదివారం గంగపుత్ర సంఘం సభ్యులందరూ అందరూ కలిసి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాలు ఎత్తుకొని ఆటపాటలతో భాజా భజంత్రీలతో వైభవంగా మొక్కులు చెల్లించుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనిఅకోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్రా సాయిలు, ప్రెసిడెంట్ గంగపుత్ర సభ్యులు, మదారి శ్రీనివాస్, సెక్రెటరీ జోగు రమేష్, ఉపాధ్యక్షుడు క్యాషియర్ మాసి పీరయ్య సభ్యుడు రిపోర్టర్ రవి గంగపుత్ర సభ్యుడు మదారి సాయిలు, మిద్దింటి పోచయ్య, కల్లూరి బాలరాజ్, నర లక్ష్మణ్, కల్లూరి గంగాధర్, కల్లూరి సాయిలు మదారి పీరయ్య , పరువయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు

**చట్టం మంథని:** ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం హరిబౌలీలోని శ్రీ అక్కన్న మాదన్న ఆలయంలో అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పట్టు వస్త్రాలు సమర్పించి... ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.....అందరికి ఆషాఢ బోనాల జాతర శుభాకాంక్షలు. బోనాలు కేవలం ఒక ఉత్సవం కాదు... మన తెలంగాణ జీవన విధానం, తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక. మన సమష్టి సంకల్పానికి, పౌరుషానికి, ఐక్యతకు, ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి, మన ఘనమైన చరిత్రకు నిలువెత్తు నిదర్శనం. బోనాలు... ఈ పదం కేవలం ఒక పండగను కాదు, మన తెలంగాణ మట్టి వాసనను, అమ్మ ప్రేమను, మన ఆత్మశక్తిని గుర్తు చేస్తుంది. గడపగడపనా వెల్లివిరిసే ఈ సంబరం, డప్పుల మోతలో ప్రతిధ్వనించే మన చరిత్ర, బోనాల్లో కనిపించే భక్తి, ఇవన్నీ మన తెలంగాణ జీవన విధానానికి ప్రాణం. సకల సృష్టికి మూలం, సమస్త



లోకాలను కాపాడే శక్తి అమ్మవారు. ఆమె చల్లని దీవెనలు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకుంటున్నా. ప్రతి ఒక్కరూ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ తల్లిని ప్రార్థిస్తున్నా. ఆమె చల్లని దయతో తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని కోరుకుంటున్నా. గోల్కొండ బోనాలు, సికింద్రాబాద్ బోనాలు, లాల్ దర్వాజా బోనాలు... ఇవి కేవలం మన రాష్ట్రానికే కాదు, యావత్ దేశానికి, ప్రపంచానికి మన తెలంగాణ జీవన విధానం, పల్లె సంస్కృతి, సాంప్రదాయాలను, ఇక్కడి ప్రజల స్ఫూర్తిని చాటి చెప్పే గొప్ప ఉదాహరణలు. జంట నగరాల్లో రాష్ట్ర పండుగ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తరపున రూ.20 కోట్లు కేటాయించాం. నగరంలోని 2783 ఆలయాలకు చెక్కుల రూపంలో ఈ నిధులను అందజేశాం. ఇది కేవలం ఒక ప్రకటన కాదు.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేసే దృఢ సంకల్పం. హరిబౌలిలోని చారిత్రక శ్రీ అక్కన్న మాదన్న దేవాలయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం నాకు లభించిన గొప్ప అదృష్టం. విశేష గౌరవం. ఈ ఆలయం కేవలం ఒక దేవాలయం కాదు, ఇది మన హైదరాబాద్ చరిత్రకు, ఆధ్యాత్మికతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీక. ఇక్కడి అమ్మవారిని దర్శించుకొని, ఆశీస్సులు పొందడం నిజంగా ఒక మధురానుభూతి. తెలంగాణ ప్రజల భక్తి విశ్వాసాలకు, సంప్రదాయ పరిరక్షణకు మా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి ఆశీస్సులతోనే ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నా.ఆ అమ్మవారి చల్లని దీవెనలతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణను అన్ని రంగాల్లో... ముఖ్యంగా ఐటీ, పరిశ్రమల రంగాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు..



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో మెదక్ ఎక్సైజ్ ఇంఫోర్స్మెంట్ అధికారులు శనివారం రాత్రి కళ్ళు డిపోలలో దాడులు నిర్వహించారు. కామారెడ్డి డిపో 1, భిక్కనూర్, చిన్న మల్లారెడ్డి, జంగంపల్లి కళ్ళు డిపోలలో కల్లు శాంపిల్ నమూనాలను అధికారులు దాడులు నిర్వహించి సేకరించడం జరిగింది. ఈ నమూనాలను నిజామాబాద్ రీజియన్ ల్యాబ్ కు పంపించినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏఈ ఎస్ శ్రీనివాసరావు, ఎస్ టి ఐ గాంధీ నాయక్, ఎస్సై అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిజానికి నైతిక దిక్సూచి



**చట్టం రామగుండం :** పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజె (ఐజెయు) అధ్యక్షులుగా సేవలందిస్తున్న మల్లవరపుల వంశీ ని, రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీలో నిర్వహించిన టియుడబ్ల్యూజె జిల్లా కార్యవర్గ సమావేశంలో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశానికి సివిల్ సొసైటీ ఫోరం (సిఎస్ఎఫ్) కార్యవర్గ సభ్యులు—ముచ్చకుర్తి చంద్ర మౌళి, లక్కం బిక్షపతి, వనం శివానందం, బల్ల శివశంకర్, తోట వేణు, ముదుతనపల్లి సారయ్య ప్రత్యేకంగా హాజరై వంశీ ని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. సిఎస్ఎఫ్ సభ్యులు మాట్లాడుతూ.... వంశీ జర్నలిజంలో నైతిక విలువలను అమలు చేస్తూ, మీడియాను ప్రజల సమస్యలపై స్పందించే ప్రాథమిక వేదికగా తీర్చిదిద్దుతున్నారు. ఆయన నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ చక్కటి ప్రమాణాలను నిలబెడుతోంది. ఫోర్త్ ఎస్టేట్‌కు స్ఫూర్తిదాయక దారి చూపుతున్నారు అని ప్రశంసించారు. సమాజానికి చైతన్యం కలిగించే లక్ష్యంతో టియుడబ్ల్యూజె, సిఎస్ఎఫ్ వేదికలను సమన్వయపరచి వంశీ చేస్తున్న కృషి అభినందనీయం. జర్నలిజం గౌరవాన్ని రక్షిస్తూ ప్రజాస్వామ్యక కావ్యంతో ముందుకు నడిపిస్తున్నారు అని తెలిపారు.ఘన సత్కారం అనంతరం వంశీ మాట్లాడుతూ.... మీరు చూపిన ఈ సన్మానం నాకు మరింత బాధ్యతను కలిగిస్తోంది. మీడియా విలువలను సమాజానికి చేరువ చేయడమే మా లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమం ఆత్మీయతతో కూడి, అభినందనల వాతావరణంలో ముగిసింది. సమావేశంలో టీయూడబ్ల్యూజే సభ్యులతో పాటు పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ప్రాంతీయ పాత్రికేయులు కూడా పాల్గొన్నారు. సభలో పాల్గొన్న సిఎస్ఎఫ్ సభ్యులు ముచ్చకుర్తి చంద్ర మౌళి, లక్కం బిక్షపతి, వనం శివానందం, బల్ల శివశంకర్, తోట వేణు, ముదుతనపల్లి సారయ్య పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాల ఉత్సవంలో ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్

**చట్టం రామగుండం :** హైదరాబాద్‌లోని ప్రసిద్ధ శ్రీ ఏడు గుడుల పోచమ్మ ఆలయంలో ఘనంగా నిర్వహించిన పోచమ్మ బోనాల ఉత్సవంలో స్థానిక ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరైన ఈ పవిత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బోనాల పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రత్యేకమైన పర్వదినం. ఇటువంటి ఉత్సవాలు సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చే అవకాశాలు. పూజారులు, భక్తులకు అన్ని ఏర్పాట్లు మెరుగ్గా ఉండేలా ప్రభుత్వంగా మేము కట్టుబడి ఉన్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల నిమిత్తం భద్రతా ఏర్పాట్లు చక్కగా నిర్వహించామని స్థానిక పోలీస్ అధికారులు పేర్కొన్నారు.



## 117వ వార్షిక బోనాల బ్రహ్మోత్సవాలు రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్



**చట్టం రామగుండం :** హైదరాబాద్ లో ఘనంగా జరుగుతున్న శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి 117వ వార్షిక బోనాల బ్రహ్మోత్సవాలలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, రథోత్సవం, శోభాయాత్రల్లో భక్తులతో కలిసి పాల్గొన్న రాజ్ ఠాగూర్ , అమ్మవారికి ప్రత్యేకంగా బోనం సమర్పించి రాష్ట్ర ప్రజల శాంతి, సమృద్ధి ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. ఇది మన భక్తి, భౌతిక స్థితిని ప్రతిబింబించే పండుగ మాత్రమే కాక, సమాజ సమైక్యతకు చిహ్నం కూడా అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... బోనాల పండుగ మన చారిత్రక గర్వకారణం. ఇలాంటి వేళల్లో ప్రజలతో మమేకమవుతూ వారికి అండగా ఉండటం ఒక ప్రజాప్రతినిధిగా నా ధర్మం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆతిథిగా వ్యవహరించారు. ఈ పండుగ నిర్వహణను విజయవంతంగా పూర్తి చేయడానికి శ్రమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## బనకచర్లతో తెలంగాణకు అన్యాయం



**చట్టం రామగుండం:** బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్, బిజెపి, టిడిపిలు గోదావరి జలాలను దోపిడీ చేస్తున్న కుట్రలో ఈ ప్రాజెక్టు భాగమని బిఆర్ఎస్‌వి కో ఆర్డినేటర్ కొలుగోరి సాయి కుమార్ (చింటు) అన్నారు. బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో రామగుండం బీసీ, ఎస్సీ హాస్టల్ లో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను స్థానిక విద్యార్థులకు బిఆర్ఎస్‌వి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ గోదావరి నదిలో 200 టిఎంసిల వాటాను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బిఆర్ఎస్‌వి కో ఆర్డినేటర్ కొలుగూరి సాయి కుమార్ (చింటు) అన్నారు. పోలవరం ప్రాజెక్టు నుండి 200 టిఎంసిల గోదావరి నీటిని రాయలసీమకు తరలించడానికి ఏపీ నిర్మించతల పెట్టిన అక్రమ ప్రాజెక్టు పోలవరంబనకచర్ల లింక్ ప్రాజెక్ట్ అని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టును నిలిపివేయాల్సిన బిజెపి ప్రభుత్వం కూడా నిధులు అందిస్తోందని ఆయన తెలియజేశారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడాల్సిన సీఎం రేవంత్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోయి సహకరిస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కళ్యాణ్, శ్రీకాంత్, రాకేష్, అజయ్ , శశి, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనం ఎత్తిన కలెక్టర్ దంపతులు

**చట్టం మెదక్ ప్రతినిధి :** నల్ల పోచమ్మ అమ్మ వారికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని తారక రామ నగర్ నల్ల పోచమ్మ ఆలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అయన సతీమణి శ్రీజ అమ్మ వారికి బోనం తీసుకు వచ్చి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల విశిష్టతను గురించి కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. పండుగను ఆషాడ మాసంలో జరుపుకుంటారు, ఇది సాధారణంగా జూలై లేదా ఆగస్టు నెలలో వస్తుందని. ఈ పండుగలో, స్త్రీలు అమ్మవారికి నైవేద్యంగా బోనం (అన్నం) సమర్పిస్తారని చెప్పారు. అమ్మవారికి నైవేద్యంగా సమర్పించే బోనం (అన్నం), పాలు, బెల్లం, నూనె మరియు ఇతర పదార్థాలతో తయారు చేస్తారని చెప్పారు. నగరంలో ఆషాడమాసంలో జరిగే బోనాలు గ్రామాల్లో శ్రావణమాసంలో జరుగుతాయి. గ్రామాల్లో కులవృత్తుల సంప్రదాయం ప్రకారం బోనాల వేడుకలను భారీ ఎత్తున నిర్వహిస్తారు. పండుగ మొదటి మరియు చివరి రోజులలో ఎల్లమ్మదేవికి ప్రత్యేక పూజలు చేస్తారన్నారు.



## బీసీలలో చైతన్యజ్యోతి రగిలిస్తున్న మన ఆలోచన సాధన సమితి నాయకులు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు కటకం నర్సింగ్ గ్రామపాటలో భాగంగా రెండో విడత లో భాగంగా ఆగస్టు మూడో తారీఖున జరిగేటువంటి గ్రామ జెండా కార్యక్రమానికి నర్సాపూర్ గజ్వేల్ సిద్దిపేటలో అనేకమంది కార్యకర్తలను శ్రేయోభిలాషులను కలుస్తూ బీసీలలో చైతన్యం తీసుకురావాలని అటువంటి ఆలోచనలు భాగంగా నేడు సిద్దిపేటలోని కుల సంఘాలతో, మేధావులతో చాలామందితో మాట్లాడి ఆగస్టు మూడో తారీఖున జరిగేటువంటి జెండా కార్యక్రమంలో పాల్గొని బీసీలలో నిద్రాణమై ఉన్నటువంటి అచేతనమైనటువంటి ఒక ఆలోచనను చైతన్యంగా తీసుకొచ్చి సమాజాన్ని చేతనం చేసేటువంటి విధంగా తయారు కావాలని అందర్నీ ఆరోజు గ్రామ గ్రామాన జెండా ఎగరవేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు, లగిశెట్టి సాయి బాబా అడ్వకేట్, సుంచు శ్రీనివాస్ నేత, అంజి రజక, వడ్డేపల్లి దశరథ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మొత్కులగూడలో కోట మైసమ్మ బోనాల పండుగ వేడుకలు



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:–** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని మొత్కులగూడ గ్రామంలో కోట మైసమ్మ తల్లి, పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పండుగలో గ్రామస్తులు అంతా భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.మహిళలు రంగురంగుల దుస్తుల్లో,శోభాయమానమైన బోనాలతో ఊరేగింపు నిర్వహించగా... ముందుగా గ్రామ పెద్దలు, యువకులు అలంకరించిన తొట్టెలతో ప్రదర్శన ఇచ్చారు. డప్పుల శబ్దాల మధ్య, నినాదాల మధ్య, అమ్మవారికి అంకితభావంతో సాగిన ఈ ఊరేగింపు పల్లకీ శోభను తలపించింది.పండుగకు ప్రధాన ఆకర్షణగా పోతురాజుల వేషధారణ, పాటలు, విన్యాసాలు నిలిచాయి. వీరి ప్రదర్శనతో గ్రామవాతావరణం ఉత్సాహంగా మారింది. ఇంటింటి మహిళలు తమ ఇంటి ముందుకొచ్చి, బోనాలు మోసుకెళ్తున్న వారికీ నీళ్లు పోసి, దండం పెట్టుకొని, భక్తి భావాన్ని ప్రదర్శించారు. పండుగ చివరగా గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయంలో ముగిసింది. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ "మమ్ము చల్లగా చూడమ్మా, మా ఇంట్లో శాంతి కురిపించమ్మా" అంటూ మొక్కులు తీర్చుకున్నారు. మా గ్రామాన్ని సుభిక్షంగా పంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ పెద్దలు, మహిళలు, యువత అంతా శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడంతో, గ్రామమంతా ఆధ్యాత్మికతతో పాటు ఆనందంతో నిండిపోయింది. మహిళల భక్తి, గ్రామీణ సాంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ ఉత్సవం గ్రామ చరిత్రలో మరచిపోలేని ఘట్టంగా నిలిచింది.

## ఏడుపాయల దుర్గామాతను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు

**చట్టం మెదక్ ప్రతినిధి :** ఏడుపాయల దుర్గామాతను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మవారి కృప వల్ల జిల్లాలో వర్షాలు అనుకున్న స్థాయిలో కురవాలని రైతులు పాడిపంటలతో మరియు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో మెలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆలయ సిబ్బంది శ్రీనివాసరావు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## కల్తీకల్లు పేరిట ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలి



**చట్టం న్యూస్ బాన్సువాడ :** కల్తీకల్లు విక్రయిస్తున్నారని గౌడ కులస్తులపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మద్యం మాఫియాక తలోగ్గి కులవృత్తిని నిర్వీర్యం చేయవద్దన్నారు. కల్తీ జరిగితే చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలవడానికి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఐదు ఎకరాల స్థలం,డ్రిప్ సౌకర్యం కల్పించి ఈత చెట్లను పెంచే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఇందూరి సిద్ధ గౌడ్, కర్రోల్ల శేఖర్ గౌడ్, బొంబోతుల సురేష్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజ కార్యక్రమం



**చట్టం / పరకాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం చేపట్టగా పేదోడి సొంత ఇంటి కల నెరవేరాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం 20వ వార్డులో సాధు విద్యులత కి మంజూరైన ఇల్లుకు ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, సమన్వయ కమిటీ సభ్యులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ మెంబర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కం వసంత, బొచ్చు శ్రీనివాస్, బొచ్చు సాల్మన్, సాదు రఘువీర్, రేండ్ల సంపత్ కుమార్,ఎండి యాకూబ్, సుదమల్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన పోచారం, కాసుల

**చట్టం న్యూస్ బాన్సువాడ :** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం, తాడ్కోల్ 2BHK కాలనీ, ప్రెస్ కాలని, కోట గల్లిలోని అన్ని కులస్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఆషాఢ మాసం బోనాల పండుగలో బోనం ఎత్తుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నైవేద్యాలు సమర్పించారు. ఈ బోనాల పండుగ ఉత్సవాలలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అమ్మ వారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బీజేపీకి గ్రామస్థాయిలో విజయం సాధించాలని కార్యకర్తలకు పిలుపు



**చట్టం గంగారం :** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలి అని బి జే పి మండల అధ్యక్షులు సువర్ణాపాక నరేందర్ పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత వాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి, గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తలకు సూచించారు. భారత ప్రధాని మోదీ సర్కార్ మూడు నెలల రేషన్ బియ్యం ఇచ్చిందని ,రైతులకు బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని, దేశంలో మతం పేరుమీద ఓట్లు అడిగిన పార్టీ కాంగ్రెసని అన్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్ లో ఎంత మంది బీసీలు ఉన్నారు? కుల గణన ప్రకారం కనీసం 8 మంత్రిత్వ పదవులు కూడా ఇంకా ఇవ్వలేదని, మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని బీఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. ఆ రాజ్యాంగాన్ని మేము గౌరవిస్తాం. రాష్ట్రంలో వేలాది గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది బిజెపి కేంద్ర ప్రభుత్వమే. గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి అని కార్యకర్తలకు బి జె పి మండల అధ్యక్షులు సువర్ణాపాక నరేందర్ పిలుపునిచ్చారు

## వేతనాలు లేక బతుకు భారంగా మారిన ఉపాధి హామీ సిబ్బంది



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** గత నాలుగు నెలలుగా జీతాలు రాక ఉపాధి హామీ సిబ్బంది ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వికారాబాద్ జిల్లాలో మొత్తం 511 మంది ఉపాధి హామీ సిబ్బంది కుటుంబాలు మౌలిక అవసరాలను తీర్చలేక తీవ్ర అవస్థలు పడుతున్నాయి. ఈ సిబ్బందిలో 321 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, 95 మంది టెక్నికల్ అసిస్టెంట్లు, 50 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 13 మంది ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, 14 మంది అడిషనల్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు, 11 మంది ఆఫీస్ సబార్డినేట్లు, డ్రైవర్లు ఉన్నారు. వీరందరికీ నాలుగు నెలలుగా జీతాలు లేవు. కుటుంబ పోషణ సవాల్‌గా మారింది. పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక, నిత్యవసరాలు కొనలేక మనోవేదనతో జీవితం గడుపుతున్నారు. గత 19 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో రాత పరీక్ష, ఇంటర్వ్యూ, డీఎస్సీ లాంటి ప్రక్రియల ద్వారా నియమితులైన ఈ సిబ్బంది వివిధ శాఖలతో కలిసి పనిచేస్తున్నారు. ముఖ్యంగా అటవీ శాఖ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, భూగర్భ జల శాఖ, ఆర్ అండ్ బి, పశుసంవర్ధక శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్, గిరి వికాసం వంటి అనేక శాఖల్లో సమన్వయంతో పని చేస్తూ గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందిరా జలప్రభ, శ్రీ శక్తి భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, పచ్చదనం, పరిశుభ్రత వంటి అనేక పనుల్లో వీరి సేవలు అపూర్వంగా ఉన్నాయి. పేస్కేల్ వర్తింప చేయాలని రాష్ట్రంలోని ప్రజాప్రతినిధుల ద్వారా ప్రభుత్వానికి సిఫార్సులు కూడా చేరినట్టు తెలుస్తోంది. జీతాలు ఆలస్యమవ్వకుండా ప్రతినెల చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, పేస్కేల్ అమలుపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని ఈ సిబ్బంది ప్రభుత్వం, రాష్ట్ర ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

## మాజీ సర్పంచ్ సంపేట ఎల్లవ కుటుంబాన్ని పరామర్శించిన విప్ ఆది శ్రీనివాస్



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో కీర్తిశేష సంపేట ఎల్లవ కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన, కుటుంబ సభ్యులతో మమేకమై ప్రగాఢ సానుభూతి తెలిపారు. కలిసి వచ్చిన మాజీ సర్పంచ్ సోమినేని కరుణాకర్తో కలిసి సంపేట గంగరాజు కుటుంబాన్ని ఆది శ్రీనివాస్ ఓదార్చారు. ఎల్లవ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## ముద్దసాని దామోదర్ రెడ్డి 69వ జయంతి వేడుకలు



**చట్టం శంకరపట్నం :** స్వర్గీయ దామోదర్ రెడ్డి 69వ జయంతి సందర్భంగా ఆదివారం శంకరపట్నం మండలం మరియు మొలంగూర్ గ్రామంలో మోరే ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకుల తో కలిసి ముద్దసాని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మోరే ప్రభాకర్ మాట్లాడుతూ అప్పటి కమలాపూర్ నియోజకవర్గం, ఇప్పటి హుజురాబాద్ నుండి తెలుగుదేశం పార్టీ తరపున శాసనసభ్యుడిగా నాలుగుసార్లు వరుసగా గెలుపొంది దామోదర్ రెడ్డి చరిత్ర సృష్టించారని చెప్పారు. తన ఇంటి గుమ్మం తొక్కిన సామాన్యులకు అర్ధ రాత్రి వరకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం అయ్యేవరకు అండగా నిలిచిన గొప్ప నేత డాషింగ్ డేరింగ్ డైనమిక్ మాస్ లీడర్ నిస్వార్థ నేత ముద్దసాని సేవలు చిరస్మరణీయం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బైరి తిరుపతి, కదిరే కొమురయ్య, ఎండి షాబీర్, గోడిశాల రాములు, వీరమళ్ళు, సముద్రాల సంపత్,ముద్దసాని అభిమానులు, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

## నేతకానీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి



**చట్టం రామగుండం :** నేతకానిమహర్ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని, నేతకానిలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రకారం టిక్కెట్లు కేటాయించాలని, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కోరారు. ఈ మేరకు ఆయన మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాదులో తన బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేతకాని మహర్ కులస్తులు 15 లక్షలకు పైగా ఉన్నారని, నూటికి ఎనభై శాతం ప్రజలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండడంవల్ల ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఇచ్చినట్లు నేతకానిమహర్ కులానికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతకాని మహర్లను నామినేటెడ్ పదవుల్లో తీసుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నేతకాని మహర్ కులస్తుల జనాభా నిష్పత్తి ప్రకారం సర్పంచ్ లు, ఎంపీటీసీ, జడ్పిటిసి టికెట్లు కేటాయించాలన్నారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# చింతకుంట గ్రామంలో ఘనంగా బోనాల పండుగ



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో ఆషాఢమాసం చివరి ఆదివారం సందర్భంగా గ్రామం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా బోనాల పండుగను గ్రామస్తులు ఎంతో ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు అందరూ కలసి అమ్మవారికి ఓడి బియ్యం, పూజా ద్రవ్యాలు సమర్పిస్తూ గ్రామ శాంతి, సమృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలను భక్తిపూర్వకంగా మోసి ఆలయ ప్రాంగణానికి చేరుకొని నిండైన భక్తి సంగీతం మధ్య జరిగింది బోనాల సందర్భంగా గ్రామం మొత్తం పండుగలో ఉత్సాహంగా కనిపించింది. భక్తులు అమ్మవారిని దర్శించుకోవడంతో అమ్మ వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రత్యేక ఆకర్షణగా బోనాల ఊరేగింపు డప్పులు భాజా బతంత్రీలతో గ్రామాన్ని శోభాయమానంగా మార్చాయి. ఆలయ కమిటీ, గ్రామ యువత సమన్వయంతో భద్రత, శాంతి, పర్యవేక్షణ ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని భక్తి, శ్రద్ధలతో సాంప్రదాయంగా జరుపుకున్నారు.

# ఇచ్చోడ మాజీ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**చట్టం నేరడిగొండ:** ఇచ్చోడ మండల కేంద్ర తాజా మాజీ ఉప సర్పంచ్ లోక శిరీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా నెరడిగొండ నివాసంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, నెరడిగొండ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, శ్యామ్ తదితరులు ఉన్నారు.

# యువ న్యాయవాదులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్



**చట్టం నిజామాబాద్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నూనెపల్లి హరినాథ్ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా న్యాయవాదులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హరినాథ్ న్యాయవాద వృత్తి విషయాలపై మాట్లాడుతూ, యువ న్యాయవాదులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలతో వృత్తిలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లె పూల జగన్ మోహన్ గౌడ్ తో పాటు ఉమ్మడి జిల్లా న్యాయవాదులు సంతోష్ శర్మ, భార్గవ్ భూపాల్, గంగరాజు, విఠల్ రావు, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కామిక్ రైటింగ్ పోటీలలో ములుగు పల్లె విద్యార్థిని ప్రతిభ



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎన్సి ఈ ఆర్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కామిక్ రైటింగ్ పోటీలలో మహా ముత్తారం మండలం ములుగు పల్లి పదవ తరగతి విద్యార్థిని బొల్లి శివ గ్రీష్మ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనారు సెల్ఫోన్ అనర్థాల వల్ల కలిగే నష్టాలు జనాభా పెరుగుదల వల్ల జరిగే నష్టాల గురించి కామిక్ రూపంలో చిత్రం అద్భుతంగా గీసినందుకు గాను జిల్లా స్థాయి అధికారులు శివగ్రీష్మ ను ఎంపిక చేశారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శివ గ్రీష్మ ద్వితీయ స్థానంలో నిలవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు అనిల్ నాయక్, సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, ఎస్ చంద్రకళ, పెనుకుల యాదగిరి, జి సుధాకర్ రెడ్డి, పి ఈటి పి వెంకటేష్, ఆర్టు టీచర్ బోనాల వెంకటేష్, సిఆర్పి బాపిరెడ్డిలు అభినందించారు. అదేవిధంగా శివ గ్రీష్మ మరెన్నోబహుమతులు అందుకొని జిల్లాకి వన్నె తేవాలని మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి, మాజీ మండల విద్యాధికారి పాశం సంజీవ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తాళ్లపల్లి రజిత హర్షం వ్యక్తం చేసారు.

# గ్రామ శివారులో ఘనంగా వనభోజనాలు



**చట్టం నసురుల్లాబాద్ :** ఆషాఢ మాసం సందర్భంగా కామారెడ్డి జిల్లా నసరుల్లాబాద్ మండల కేంద్రంలో గ్రామ పెద్దలు అన్ని కులాల సభ్యులు గ్రామ శివారులో గల పాష్క రాజుల వద్ద ఉదయం గ్రామ పెద్దకాపు ఆలయం వద్ద అమ్మ వారికి ప్రత్యేక పెరుగు నైవేద్యం సమర్పించి అనంతరం అన్ని కులాల పెద్దలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గ్రామస్తులు పస్కా రాజులకు కుంకుమ పసుపు కొబ్బరికాయలతో పూజలు చేశి మేకలు బలి ఇచ్చారు. అనంతరం గ్రామంలోని ప్రజలందరూ కుటుంబ సభ్యులతో గ్రామ శివారులో వన భోజనాలు నిర్వహించి సంతోషంగా పండగ జరుపుకున్నారు. దూరప్రాంతాలో ఉన్న గ్రామస్తులు ఈ పండుగకు గ్రామానికి చేరుకొని ఈ పండగ రోజు ప్రత్యేకంగా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు ఆనందంగా పండగ ఉత్సవాలు నిర్వహించారు.

# బాల గణేష్ మండలి సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

**చట్టం న్యూస్ బాన్సువాడ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో ఆదర్శ కాలనీ బాల గణేష్ మండలి చిట్టి సభ్యుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటూ వనభోజనాలు ఘనంగా నిర్వహించారు 60 మంది చిట్టి సభ్యులకు ప్రతి ఒక్కరికి సన్మానిస్తూ గిఫ్ట్ ద్వారా తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కాలనీ భక్తమండలి కొండలరావు పటేల్ శ్రీనివాస్, శివకుమార్ కుమార్ శ్రీరామ్, విట్టల్, చందు, రామూసేట్, బాల గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు.



# మహిళల ఆత్మవిశ్వాసమే సమాజం పురోగతికి మూలం

▸ **నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ :** మహిళల ఆత్మవిశ్వాసమే సమాజం పురోగతికి మూలమనే విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం వారిలో ఆత్మవిశ్వాసం కల్పించేందుకు అనేక కార్యక్రమాలను, పథకాలను చేపట్టి అమలు చేస్తున్నట్లు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబురాలను అత్యంత ఘనంగా అట్టహాసంగా నిర్వహించారు.ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే, పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ హాజరు కాగా జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యేలను మహిళలు బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆత్మవిశ్వాసమే సమాజం పురోగతికి మూలమని, అందుకు అనుగుణంగానే మహిళాలు ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం బలమైన పునాది వేస్తుందని అన్నారు. మహిళలందరూ కోటీశ్వరులుగా మారడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళల అభ్యున్నతి, ఆత్మవిశ్వాసమే తెలంగాణ రాష్ట్రానికి బలమైన పునాదిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారని తెలిపారు. మహిళలకు నేడు అన్ని రంగాల్లోనూ ప్రోత్సాహాన్ని, అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా సంక్షేమం కోసం చేపట్టిన వివిధ పథకాల గురించి వివరించారు. స్వయం ఉపాధికి తగిన ప్రోత్సాహం, స్వయం సహాయక సంఘాల పెంపుదల, విద్య, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...1992 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం డ్వాక్రా పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగు పథకంగా నామకరణం చేసి దాన్ని కొనసాగించారని, 2004 నుండి 2014 వరకు ఐకేపీగా నామకరణం చేసి మహిళల అభ్యున్నతికి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి చేశారని కొనియాడారు. 2014 నుంచి 2023 వరకు గత ప్రభుత్వం హయాంలో మహిళల సంక్షేమం పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. మహిళా సంక్షేమం గురించి ఏనాడు కూడా వారు ఆలోచించలేదని, ఐదేళ్లపాటు మంత్రివర్గంలో మహిళనే లేకుండా కొనసాగించారంటే మహిళల సంక్షేమానికి ఎంత ప్రాధాన్యం ఇచ్చారో అర్థం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ చిన్న ఓబులేసు, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ పరిష్కారంలో 'జాప్యం'

**చట్టం, వరంగల్:** అనధికార (నాన్ లే ఔట్) ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2015 నవంబర్లో జీఓ నెంబర్ 151 పేరిట ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు అవకాశం కల్పించింది. 201516 మధ్య ఎల్ఆర్ఎస్ కోసం కుడాకు దాదాపు 30వేల దరఖాస్తులు వచ్చాయి. అందులో వివిధ కారణాలతో దాదాపు 2వేల వరకు దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, హెచ్టీ లైన్లు, తదితర కారణాల వల్ల అవి తిరస్కరణకు గురయ్యాయి. 2016 వరకూ ఈఎల్ఆర్ఎస్ జీఓ కొనసాగింది. కానీ ఆ దరఖాస్తుల్లో దాదాపు 3వేల దరఖాస్తులు రూ. 10వేలు ఇనిషియల్ పేమెంట్ చేసినప్పటికి ఇప్పటి వరకు వారి దరఖాస్తులు క్లియర్ కాలేదు. దింతో 10ఏండ్లుగా ఆయా ప్లాట్ల యజమానులు వారి దరఖాస్తులు ఎప్పుడు క్లియర్ అవుతాయోనని ఎదురు చూస్తున్నారు. 151 జీ ఓ ప్రకారం రూ.10వేలు కట్టిన వారి నుంచి కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) ప్లాట్ కు మిగతా ఎల్ ఆర్ ఎస్ ఛార్జి కట్టించుకోవాలి. ఇందులో సేల్ డీడ్ పై 14శాతం ఎల్ ఆర్ ఎస్ చార్జీలు, బెటర్ మెంట్ చార్జీలు ఉంటాయి.


GOVERNMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT DEPARTMENT
Memo No.632/Plg.II(1)/2018 Dated:12.10.2020
Sub: Municipal Administration and Urban Development Department- Disposal of old LRS applications as per new LRS Rules 2020 – Reg.
ARVIND KUMAR
PRINCIPAL SECRETARY TO GOVERNMENT
//FORWARDED ::BY:: ORDER//
SECTION OFFICER

**కుడాకు ఆదాయం సమకూరే ఛాన్స్..**

2020 అక్టోబర్ లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ఎల్ ఆర్ ఎస్ స్కీమ్ కోసం 2015 దరఖాస్తుదారులకు కొత్త అప్లికేషన్ అవసరం లేదు. 2020 జీ ఓ ప్రకారం 2015 దరఖాస్తుదారులు రూ.1000 ఇనిషియల్ పేమెంట్ కట్టాల్సిన అవసరం లేదు. 2015 దరఖాస్తులకు కూడా 2020జీ ఓ వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. కానీ కుడా అధికారులు వీరి దరఖాస్తులను క్లియర్ చేయడం లేదని ఆరోపణలున్నాయి. 2015 ఎల్ ఆర్ ఎస్ ల దరఖాస్తులను క్లియర్ చేస్తే 'కుడా'కు 3వేల మంది దరఖాస్తు దారుల నుంచి దాదాపు రూ. 15కోట్లు ఆదాయం సమకూరే అవకాశం ఉందని దరఖాస్తు దారులు, పలువురు అధికారులు, లైసెన్స్ సర్వేయర్లు, చర్చించుకుంటున్నారు. ఈ విషయం పై కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ చొరవ తీసుకొని పరిష్కరించాలని దరఖాస్తుదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పెరిగిన మార్కెట్ వాల్యూతో అదనపు భారం..**

2015తో పోల్చితే ఇప్పుడు ఎల్ ఆర్ ఎస్ చార్జీలు అధనంగా భారం పడే అవకాశం ఉంది. అప్పుడు మార్కెట్ వాల్యూ తక్కువ. 2020 తర్వాత భూముల మార్కెట్ వాల్యూ పెరిగింది. దింతో సదరు ప్లాట్ యజమానులపై భారం పడే అవకాశం ఉంది. 2015ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులు ప్రస్తుతం ఎల్ ఆర్ ఎస్ తో సంబంధం లేకుండా నేరుగా బిల్డింగ్ పరిమిషన్ కోసం వెళితే రూ. వేలల్లో అదనపు చార్జీలు పడుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దింతో ప్లాట్ల యజమానులు ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. కాగా 2015 నాటి దాదాపు 3వేల మంది దరఖాస్తు దారులను పరిగణలోకి తీసుకుని, వారి నుంచి మిగతా ఎల్ ఆర్ ఎస్ చార్జీలు కుడా అధికారులు కట్టించుకుంటే కుడాకు దాదాపు రూ.15కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని తెలుస్తోంది. మరోవైపు ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుల పై అదనపు భారం తొలుగుతుంది. కుడా అధికారులు చొరవ తీసుకుంటే ఈ ప్రక్రియను దాదాపు రెండు నెలల్లో పూర్తి చేయొచ్చని తెలుస్తోంది.

**భారం పడే అవకాశముందిలా..**

తొర్రూర్ కు చెందిన ఓ వ్యక్తి హంటర్ రోడ్ లో ఉన్న తన ప్లాట్ ఎల్ ఆర్ ఎస్ కోసం 2015లో వచ్చిన జీ ఓ ప్రకారం తన 308గజాల ప్లాట్ కోసం నాటి మార్కెట్ వాల్యూ గజానికి రూ.900 ప్రకారం మొత్తం ఎల్ ఆర్ ఎస్ చార్జీలు దాదాపు. 59,500 కట్టాల్సి ఉండేది. అందులో ఇనిషియల్ అమౌంట్ రూ.10వేలు పోను మిగతా 49,500కట్టాల్సి ఉండేది. కానీ ఆయనకు ఎల్ ఆర్ ఎస్ 2020 జీ ఓ ప్రకారం ఆయనను పరిగణలోకి తీసుకోకపోవడం వల్ల ప్రస్తుతం ఆయనకు దాదాపు 2.37లక్షలు వరకు ఎల్ ఆర్ ఎస్ చార్జీలు పడుతున్నాయి. 2020 జీ ఓ ప్రకారం వీరిని పరిగణలోకి తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ, అప్పుడే రూ. 10వేలు చెల్లించినప్పటికి కుడా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం రూ. 2లక్షలు అదనపు భారం పడే అవకాశం ఉంది.

# సన్న వడ్ల బోనస్ కోసం రైతుల ఎదురుచూపు

**చట్టం, మల్లాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించింది.ధాన్యం కొను గోలు కేంద్రాల్లోనే అమ్మితే మద్దతు ధర రూ. 2320తో పాటు రూ. 500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ సర్కారు ప్రకటించింది. మల్లాపూర్ మండల వ్యాప్తంగా యసంగి సీజన్లో సుమారు 2000 వేల క్వింటాళ్ల వరకు సన్న వడ్ల ధాన్యాన్ని పండించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు పోసి తూకం వేయించారు. వారం రోజుల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో పడిన ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ డబ్బులు ఇప్పటివరకు కూడా పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీ నిలబెట్టుకోవడంలో విఫలమైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వరిసాగు చేస్తే బోనస్ చెల్లిస్తామని ప్రచారం నిర్వహించడంతో జిల్లాలోని రైతులు సన్నాల సాగుకు మొగ్గు చూపారు. అయితే సీజన్ ముగిసి దాదాపు మూడు నెలలైన బోనస్ డబ్బులు పూర్తిస్థాయిలో జమకాకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంతో సన్నరకాన్ని ప్రోత్సహించింది. ఈ క్రమంలో కేంద్రప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లించాల్సి ఉంది. అయితే వర్షాకాలం సీజన్ ప్రారంభమైనా ఇప్పటి వరకు బోనస్ చెల్లింపు జరగకపోవడంతో పెట్టుబడి సమయంలో నగదు చేతికందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం రైతుల ఆవేదనను గుర్తించి వెంటనే సన్న వడ్లకు బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని వేడుకుంటున్నారు. రైతుల ఆవేదన గుర్తించి ప్రభుత్వం రైతుల ఖాతాలో ధాన్యం డబ్బులు జమ చేస్తుందో లేక కాలయాపన చేస్తుందో వేచి చూడాలి.

**మూడు నెలలుగా ఎదురుచూపు**



సన్న వడ్లకు బోనస్ ప్రకటనతో దొడ్డు ధాన్యం వెయ్యకుండా సన్న వడ్ల వేసాను. ధాన్యం తూకం అయ్యాక ఖాతాలో మద్దతు ధర డబ్బులు మాత్రమే పడ్డాయి ఇప్పటికి బోనస్ డబ్బులు పడకపోవడంతో అవి పడతాయో పడవో అని ఆందోళన చెందుతున్నాము.సన్న వడ్ల బోనస్ డబ్బులు యాభై వేల వరకు రావాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి బోనస్ చెల్లించాలని కోరుతున్నాం..

**మిట్టపల్లి.గంగా రెడ్డి**

# గాంధీ గంజి కూరగాయల వర్తకుల సంఘం ఆధ్వర్యంలో బోనాలు



**చట్టం నిజామాబాద్:** ఆదివారం గాంధీ గంజిలోని రిటైల్ కూరగాయల వర్తకుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాలకు ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముప్పగంగా రెడ్డి, విశిష్ట అతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలు బాగుండాలని ఆనాదిగా వస్తున్నటువంటి సాంప్రదాయంలో భాగంగా ప్రతి ఏటా బోనాల పండుగ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి.లింగం, కార్యదర్శి కండ్లకోయ ప్రసాద్, కోశాధికారి సాయిలు, రాజు, ఏ.సిహెచ్ సత్యనారాయణ, కే.కృష్ణ, అశోక్, మల్లేష్, సలీం, కండ్లకోయ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్, జగదాంబ ఆలయ నిర్మాణానికి విరాళం



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట మండల కేంద్రంలో నూతనగా నిర్మిస్తున్న, గిరిజనుల ఆరాధ్యదైవం అయిన సేవాలాల్ మారాజ్ ,, జగదాంబ మాత ఆలయ నిర్మాణానికి ఆదివారం లింగంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబోగడ భీమ్ రావు 50 బస్తాల సిమెంటును విరాళంగా ఇచ్చినట్లు బంజారా మండల అధ్యక్షులు దేవదాస్ తెలిపారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు భీంరావు మాట్లాడుతూ ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు కావున వాటి నిర్మాణం అభినందనీయమని తెలిపారు. ఆలయ నిర్మాణంలో నాకు అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాని తెలిపారు. అనంతరం బంజారా సంఘం మండల సభ్యులు భీమ్ రావు ను శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బదారు వెంకట్ రెడ్డి, కృష్ణ, జగ్య నాయక్, విశ్వశ్వర్ శర్మ, రాజు, సాయిలు, బంజారా నాయకులు గన్ను నాయక్, మోతిలాల్, సర్వన్, నాణ్య నాయక్, బద్రు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ వడ్డెర సంఘం నాయకులు పిట్ల శ్రీధర్



**చట్టం న్యూస్ బాన్సువాడ:** తెలంగాణ జాతీయ వడ్డెర సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఆప్యాయంగా హత్తుకొని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ గంగాధర్, సొసైటీ చైర్మెన్ కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎజాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నార్ల సురేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గురు వినయ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నార్ల రవీందర్, మాజీ కౌన్సిలర్ లింగం, నాయకులు అజీమ్, నర్సన్న చారి, విద్యార్థి నరేష్, NT రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు అస్వస్థత

**చట్టం, కొల్లాపూర్ :** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. కొద్ది రోజులుగా ఉడికి ఉడకని అన్నం తో పాటు పురుగులన్నం పెడుతుండడంతో దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులకు ప్రాథమిక వైద్యం అందించకుండా తల్లిదండ్రులను పిలిపించి అస్వస్థతకు గురైన పిల్లలను ఇళ్లకు పంపించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని బయటికి పోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే అస్వస్థతకు గురైన కొంతమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విషయాన్ని బయటకు చెప్పడంతో ఆదివారం గురుకుల పాఠశాల వద్ద గందరగోళం నెలకొన్నది. కల్తీ ఆహారం పెట్టడంతోపాటు సీజనల్ వ్యాధులు వచ్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోకపోవడంతో తమ పిల్లలు అస్వస్థతకు గురయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. మెనూ ప్రకారం భోజనాలు పెట్టకుండా బియ్యంలో పురుగులు ఉన్న అలాగే వండి పెడుతున్నారని విద్యార్థుల ఆరోపించారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను మండలంలో ఉన్న ప్రాథమిక వైద్య కేంద్రానికి కూడా తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం వహించారని ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ప్రభుత్వ గురుకులాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని సీపీఎం మండల కార్యదర్శి దశరథం ఆరోపించారు. గురుకుల పాఠశాలలపై అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. పెద్దకొత్తపల్లి గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ పై విచారణ జరిపి సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com